VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 203 A

విశాలాంధ్ర

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	విజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28 00 ...	30 00
ఆరు మాసాలు ...	14 00 ...	15 00
మూడు మాసాలు ...	7 00 ...	7 75
ఒక మాసం ...	2 40 ...	2.60

సంపుటి 12 | విజయవాడ • 11 మార్చి 1963 • సోమవారం | సంచిక 331

ప్రభుత్వ అధిక పన్నుల పద్ధతికి అస్సాం కమ్యూనిస్టుల ఖండన

అత్యవసర పరిస్థితి సాకుతో సామాన్యప్రజలనుపీల్చివేసేవిధానాలు పనికిరావని స్పష్టీకరణ

పేద జనాన్ని సూటిగా దెబ్బతీసే నిర్బంధ పొదుపుపథకంఉపసంహరించుకోవాలనివిజ్ఞప్తి

గౌహతి, మార్చి 10

ప్రభుత్వ పన్నుల ప్రతిపాదనలను, ధరలు పెరగడానికి అవకాశం యిస్తున్న ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించుతూ అస్సామ్ కమ్యూనిస్టు సమితి ఒక తీర్మానం చేసింది

మూడు రోజులుగా జరుగుతున్న సమితి సమావేశానికి కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ యస్.ఎ. డాంగ్ అధ్యక్షత వహించారు.

ధరలు పెరగకుండా ప్రభుత్వం తగిన చర్యలను వెంటనే తీసుకోవాలని సమితి తన తీర్మానంలో కోరింది. జాతీయ రక్షణ పేరుతో సామాన్య ప్రజలను పీల్చివేసే విధానాలు పనికిరావని తెలిపింది.

ప్రస్తుత పన్నులవిధానాన్ని ప్రభుత్వం మార్చుకునేటట్లు తగిన వొత్తిడిని తీసుకొని రావాలని ప్రజలకు సమితి తన తీర్మానంలో విజ్ఞప్తి చేసింది. కిరోసిన్, కాగితం మొదలుగాగల వాటిపై పన్నులను ఉపసంహరించుకోవాలని కోరింది. అలాగే సామాన్యప్రజలను సూటిగా దెబ్బతీసేనిర్బంధ పొదుపు పథకాన్ని కూడా ఉపసంహరించుకోవలసిందిగా ఆ తీర్మానం కోరింది.

మరో తీర్మానంలో సమితి, రక్షణ చట్టంక్రింద అసమానంలో అరెస్టుచేసిన రాజకీయ డిమెన్యూలందరికీ వెంటనే విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేసింది. అస్సామ్ డిటెన్యూలలో యాభైమందిని ఒరిస్సా జైళ్ళలో నిర్బంధించారు. వారిని అస్సామ్‌కు వెంటనే మార్చవలసిందిగా ఎన్నోసార్లు మెమొరాండంలు పంపినా ఖాతరు చేయలేదని సమితి తన తీర్మానంలో నిరసించింది

అత్యవసర పరిస్థితులనే సాకుతో కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలను స్థంభింపజేయడానికి కమ్యూనిస్టులను కాలపరిమితిలేకుండా డిటెన్షన్‌లో వుంచుతున్నారని ఆ తీర్మానం నిరసించింది.

కే. లయిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, దాతార్, కమ్యూనిస్టునాయకుడు జీవానందం మొదలుగాగలవారి మృతికి సంతాపాన్ని తెలుపులూకూడా ఒక తీర్మానంచేశాయి.

క్యూబానుండి సోవియట్ సైనికులు ఉపసంహరించుకుంటున్నారని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ తెలియజేశారు.

బ్యారను వర్జీనియా పొగాకు రైతులకు హెచ్చరిక

గుంటూరు, మార్చి 10

వర్జీనియా పొగాకు కొనుగోలు వినియమై గుంటూరు పొగాకు రైతు సంఘమువారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

కేంద్రప్రభుత్వం పొగాకు రైతుల క్షేమంకోరి బ్యారను వర్జీనియా పొగాకును 2-8-63 నకంట్రోలు వస్తువుల జాబితాలో చేర్చి వినిధరకముల బ్యారను వర్జీనియా పొగాకుకు ఈ సంవత్సరం పంటలకుండే కనిష్ఠధరలను నిర్ణయించేశారు. కనిష్ఠ ధరలకంటె తక్కువధరకు ఎగుమతి నిషేధించారు. ఆ విధంగా రైతుల పంటకు రక్షణ కల్పించారు. అందువలన రైతులు తమ పంటకును తక్కువ ధరకు అమ్ముకొనవలసిన అగత్యం ఏమాత్రంలేదని యింకను మూలముగా హెచ్చరించుచున్నాము.

ఆఫ్ఘన్ ప్రధాని రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 9

ఆఫ్ఘనిస్తాన్ ప్రధానమంత్రి సర్దార్ దావూద్‌ఖాన్ తన మంత్రివర్గం రాజీనామాను, ఆ దేశపు రాజుకు అందజేసినట్లు యీ రోజు యిక్కడ ప్రకటించబడింది

పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికలు

రెండు నియోజకవర్గాల్లో నామినేషన్ల దాఖలు

కలకత్తా, మార్చి 10

పశ్చిమబెంగాల్ శాసనసభకు బుర్జోరా నియోజకవర్గం నుండి జరుగనున్న ఉప ఎన్నికలలో, ఒకరు కాంగ్రెసు, మరో కమ్యూనిస్టు అభ్యర్థి మాత్రమే నిన్న నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

నామినేషన్ల గడువు నిన్నటితో ముగిసింది. శ్రీ ప్రమథఘోష్ అనే సభ్యుని మృతివల్ల యీ స్థానం ఖాళీపడింది

ఈ రాష్ట్రంలోని బోన్‌గాన్ అనే మరో నియోజకవర్గానికి ఒక కమ్యూనిస్టు, ఇద్దరు కాంగ్రెసు, ఇద్దరు హిందూ మహాసభ, ఒకరు స్వతంత్రపార్టీ, మరో జనసంఘం అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేశారు. బోన్‌గాన్ శాసనసభా స్థానం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ శివశంకరతర్కధార్ మృతి తోరణంగా ఖాళీ అయింది.

శ్రీ ఆలీసాబ్రీ భారత సందర్శన

ఏప్రిల్ మాసాంతంలో

కైరో, మార్చి 10

సంయుక్తఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ ప్రధాని ఆలీసాబ్రీ ఏప్రిల్ మాసాంతంలో భారతదేశానికి వస్తారని అధికారయుతంగా తెలియజేయబడ్డింది.

అలీసాబ్రీ చైనా ప్రభుత్వ ఆహ్వానంపై పెకింగ్ సందర్శించనున్నారు. ఆయన తిరుగు ప్రయాణంలో మాస్కో గూడా వెళతారు.

కైరోలో భారత రాయబారి శ్రీ అజీం హుసేన్ ఈరోజు ఆయనతో సంభాషించారు సిరియాలో యిటీవలి పరిణామాలు, కొలంబో ప్రతిపాదనలపై చైనా వైఖరి యీ సంభాషణల సందర్భంలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

నిరక్షరాస్యుల సంఖ్య నానాటికీ పెరుగుదల

గత పదేండ్లలో మరో మూడు కోట్ల వరకు పెరిగినట్లు విద్యామంత్రి వొప్పుకోలు

న్యూఢిల్లీ, మార్చి 10

మనదేశంలో నిరక్షరాస్యుల సంఖ్య గత దశాబ్దంలో మరో మూడు కోట్లు పెరిగింది.

దిగ్భ్రాంతి కలిగించే ఈ విషయాన్ని విద్యామంత్రి డాక్టర్ శ్రీ మౌలీ గత బుధవారంనాడు లోక్ సభలో అంగీకరించవలసి వచ్చింది.

అక్షరాస్యుల శాతం పెరిగినప్పటికీ ఆ చరణలో నిరక్షరాస్యులసంఖ్య పెరిగిందనీ, ఇందుకు కారణం మొత్తం జనాభా మరో ఎనిమిది కోటలవరకు పెరగడం కారణమనీ డాక్టరు శ్రీ మౌలీ వాదించారు.

నిరక్షరాస్యతను అంతరింపజేయడానికి ప్రభుత్వం ప్రాథమిక విద్యా పథకాలను విస్తరింపజేయడానికి, నిర్బంధ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడానికి పూనుకొన్నదని ఆయన చెప్పారు.

అయితే సామాన్యాన్నంతటినీ అక్షరాస్యులుగా చేయడానికి కనీసం ఒక శాస్త్రీయమార్గాన్ని కూడా విద్యామంత్రి వోటిమాటగా నన్నా చెప్పలేకపోయారు (వి. పి. ఎ)

కార్మికుని అపహరణ

ఐ. యన్. టి. యు. సి వారి దురాగతం

కొత్తగూడెం, మార్చి 10

స్థానిక జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుచరులయిన కొందరు దుండగులు, నిన్న పుదుమంరేవు యిన్‌క్లైన్‌లో పనిచేస్తున్న శ్రీ కొత్తపెంద్రు అనే కార్మికుణ్ణి బలవంతంగా లాక్కొని వెళ్లి కోడంతో నిర్బంధంలో వుంచి చంపుతామని బెదిరించి ఒక ఘటన కడిక్కడ వెళ్లడయింది.

శ్రీ పెంద్రు వారి నిర్బంధం నుండి యెలాగో తప్పించుకొని బెటుపడి మూడవ నెంబరు పోలీసు స్టేషన్‌లో ఆశ్రయం పొందాడు. (వి. వి.)

ఆర్థికమంత్రి ఉపన్యాసం

విద్యాపద్దుపైచర్చముగిస్తూ శ్రీవజ్రవేలుశెట్టివిమర్శ

హైదరాబాద్, మార్చి 19

విద్యామంత్రి ఉపన్యాసం చదివిన ప్రతివారికి ఆయన విద్యారంగంలో ప్రభుత్వం పొందిన విఫలతను అంగీకరించినట్లు స్పష్టమవుతున్నదని విద్యాపద్దుపై జరిగిన చర్చను ముగిస్తూ కమ్యూనిస్టు ప్రజాతంత్రపక్ష సభ్యుడు శ్రీ వజ్రవేలుశెట్టి విమర్శించారు.

మంత్రి తన ఉపన్యాసాన్ని సభలో చదవకపోవటంవల్ల చాలా మంచిపని చేశారని అంటూ అందులో అసత్యములు తప్పకనిపించేవేమీ లేవని తీవ్రంగా నిరసించారు. అది చదివిన ప్రతివారికి "నూతన భవనాల నిర్మాణంలేదు" ప్రాథమిక విద్యాపథకాలుగాని, కాలేజి విద్యాపథకాన్ని గాని 1962-64కు విస్తరింపజేసే సమస్యలేదు మొదటి రెండు తరగతులను మీప్పు పద్ధతిని నడుపుతాము, అదేకాకుండా అవసరమయితే ఇతర క్లాసుల విస్తరణంకూడా చేస్తాము నూతనంగా ఉపాధ్యాయుల నియామకసమస్యలేదు అత్యవసర పరిస్థితి పేరు చూపికి 50 మంది ఉపాధ్యాయుల తొలగింపు, 1963-64 పాఠ్యపుస్తకాల సప్లయి బాధ్యతను ప్రభుత్వం చేబట్టలేదు, కొన్ని ప్రైవేటింగ్ స్కూళ్ళను మూసివేస్తాము స్కూళ్ళను విస్తరింపజేసేదిలేదు ప్రాథమిక మిడిల్ స్కూల్స్ తెరవేదిలేదు, అదిలేదు, ఇదిలేదు అనేగాని, ఫలానా నూతన పథకం చేబడుతున్నామన్నమాట ఎక్కడా కనుపించదు అన్నారు.

విద్యారంగంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితే కొనసాగింపబడుతుందనే మంత్రుల వాదనలను ఆయన అసహ్యం చేశారు.



1962-63 బడ్జెట్‌లో విద్యా పద్దుకింద రు. 78 లక్షలు కేటాయించగా, 1963-64 నాటి మరో రు. 25 లక్షలే పెంచటం జరిగింది. ఈ లెక్కన మొత్తంలో ప్రస్తుత పరిస్థితిని ఎలా నిలబెట్టగల్గుతారో అర్థంకాని విషయమని ఆయన అన్నారు.

కేబాయింపులలో కోత

విశ్వవిద్యాలయ విద్యకు సంబంధించిన సంతర్పణకు దానికి కేటాయించే, మొత్తం రోజు రోజుకు దిగజారిపోతున్నది.

1961-62లో రు. 3 94 కోట్లు కేటాయించగా, గత సంవత్సరము రు 2-30 కోట్లే కేటాయించారు అంటే నూటికి 80 వాతున్నకోత పెట్టారు కేటాయింపులలో కోత పెట్టడమే గాకుండా కేటాయించిన మొత్తాలు ఖర్చు పెట్టడంలేదు మొత్తం ఈ ప్రణాళికా కాలంలో విద్యా పద్దుకింద కేటాయించిన ధనం రు 40 56 కోట్లు తరువాత దానిని తిరగదోడి రు. 19 09 కోట్లకు తగ్గించారు 1961-62లోరు 3 37కోట్లు ఖర్చుపెట్టవలసి ఉండెగా 2 03 కోట్లు ఖర్చు పెట్టారు 1962-63లోరు 2 68 కోటలకు రు 1 28 కోటలకే తగ్గించి ఖర్చు పెట్టడ జరిగింది అంటే ప్రభుత్వ యంత్రాంగంలో ఏ లోపము లేకపోతే ఎందుకని కేటాయించిన మొత్తాన్ని ఖర్చు పెట్టలేకపోయారో ఒక ప్రశ్నకు విద్యావకాశాలు

(మిగతా 3 వ పేజీలో)

బడుగువారిపైన మొరార్జీకి ఎంత దయ!



—శంకర్స్‌వీక్లీ సౌజన్యంతో

విద్యారంగంలో మళ్ళీ ప్రయివేటు మేనేజిమెంట్ల సంఖ్య పెంపుదల

అనుచితమని శాసనమండలిలో విద్యా పద్దుపై ప్రసంగిస్తూ శ్రీ చెన్నుపాటి లక్ష్యయ్య విమర్శ

హైదరాబాద్, మార్చి 10

"ప్రైవేటు మేనేజిమెంట్ల అక్రమ పద్ధతులు విపరీతంగా పెరిగిపోవటంవల్ల, ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న నిర్ణయం జరిగింది. అందుకు విరుద్ధంగా, పాఠశాలను నిర్వహించే ప్రైవేటుసంస్థల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు యిప్పుడు విద్యామంత్రి చెప్తున్నారు. ఇది సర్వనాశనం" అని శాసనమండలిలో విద్యాపద్దుపై చర్చలో పాల్గొంటూ ప్రజా పక్ష ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ చెన్నుపాటి లక్ష్యయ్యగారు విమర్శించారు.

శ్రీ లక్ష్యయ్య ఈ నెల 5 న విద్యాపద్దుపై ప్రసంగించారు ఎయిడెడ్ పీఠశాలలలో ఇప్పుడు గూడా జరుగుతున్న లోపాలను ఉదహరిస్తూ ఆయన యిలా అన్నారు.

"గుంటూరుజిల్లా పేటపాలెం లోని ఓరుగంటిరెడ్డి ఎలిమెంటరీ పాఠశాల చాల సంవత్సరాలుగా నాగుకూంది మే నేజరు విద్యా నిబంధనలను ధిక్కరించినందున పాఠశాల మెనేజిమెంటును రద్దు చేయటానికి విద్యాధికారులు నోటీసు యిచ్చారు అదికాస్తంటగా యున్న మే నేజరు, క్రిమినల్ కేసులో అరెస్టు కాబడి తిరిగివచ్చిన తర్వాత పాఠశాలలో చేరుటమాని తన యింటి వద్ద బడి స్కూలు పెట్టితే ఇది రూల్సుకు అది విరుద్ధమైనా, అసలు పాఠశాల ఉపాధ్యాయులకు 18 నెలల నుండి జీతాలు ఆపివేసి ఏమీ చేయలేమని చెప్పుచున్నారు.

గుంటూరుజిల్లా కొలకలూరులోని సీనియరు బేసిక్ స్కూలులో ముగురు ఉపాధ్యాయులను తొలగించితే తిరిగి చెర్చుకొమ్మని యిచ్చిన ప్రభుత్వ ఉత్తరువులను మే నేజరు ధిక్కరించాడు అంతేగాక అతనిమీద అనేక నేరాలున్నాయి అయినా ఆమే నేజరు హైకోర్టుకు వెళ్ళితే వారు తిరిగి నోటీసులు సక్రమరూపంలో యిచ్చి మే నేజిమెంటును తొలగించవలసిందిగా తీర్పు చెప్పారు. అధికారులు తిరిగి నోటీసులు యిచ్చారు కాని మే నేజరు ధిక్కరించారు. అయినా ప్రభుత్వం అతని చేయి చేయజాలకపోయింది ఆ ఉపాధ్యాయులు అప్పటికి నిరుద్యోగులైయున్నారు.

గుంటూరులోని లూథరన్ మిషన్ పర్సన్ హైస్కూలు కమిటీ వారు ప్రభుత్వ ఉత్తరువును ధిక్కరించితే గ్రాంటు 1962 ఏప్రియల్ నుండి ఆపివేశారు. ఆ కమిటీ ప్రధాన బాధ్యులు గుంటూరు ఏ.సి. కాలేజి ప్రిన్సిపాలు, గత ఎన్నికలలో ఒంగోలు పార్లమెంటు సీటుకు కాంగ్రెసు తరపున పోటీ చేసిన వ్యక్తియున్నారు. అయినా యిప్పటికి రెండు సంవత్సరాలైనా తీర్పు చెప్పలేకపోగా ఆ ఉపాధ్యాయులందరకు గ్రాంట్లు ఆపివేశారు గుంటూరులోకి నెలపాటు జీతాలులేక ఉపాధ్యాయులు బాధపడుతుంటే ప్రభుత్వం ముందుకు తెస్తే ఇప్పుడు అధికారుల ద్వారా యిస్తున్నారు.

ఇదంతా మేనేజర్ల సర్వాధికారాన్ని మనుకుంటున్నందున, విద్యానిబంధనలకు ధిక్కరించుకున్నందున జరుగుతున్నది. పరిస్థితి లీలావుండగా ఎందుకుఎయిడెడ్ పీఠశాలలు తిరిగి పెంచాలని నిర్ణయించారో అర్థం కావటంలేదు

అంతేగాదు. ఎయిడెడ్ సెకండరీ స్కూళ్ళలో క్రిందటి సంవత్సరంవరకు మూడవంతు జీతాలు మే నేజిమెంటు యివ్వాల్సి వుండేది. ప్రతి సంవత్సరం ఆ డబ్బు సేరిందనే ఉపాధ్యాయుల జీతాలే ఆ కాలానికి యివ్వకుండా యిచ్చినట్లు మాయం చేశారు అయితే ఈ సంవత్సరంనుండి మొత్తం గ్రాంటు ప్రభుత్వమే యివ్వను, మే నేజిమెంటుకు పదిశాతం మే నేజిమెంటు గ్రాంటు మంజూరుచేసి అంగీకరించి ఉత్తరువు యిచ్చారు ఇందుకు ప్రభుత్వాన్ని అభినం

(మిగతా 3 వ పేజీలో)

ద. వియత్నామ్‌లో విషవాయు ప్రయోగం

ప్రజా విముక్తి సేనలపై అమెరికా ఒడిగడుతున్న ఘాతుకం

మాస్కో, మార్చి 9

దక్షిణ వియత్నామ్‌లో ప్రజా విముక్తి గెరిల్లా సైనికదళాలపై సాగిస్తూన్న యుద్ధాలో అమెరికా సైనికాధికారులు విష పదార్థాలను కూడా ప్రయోగించారనీ, వీటి ప్రయోగంవల్ల వేలకొలది ప్రజలు దుర్మరణం పొందారనీ, పెలాది యకరాల పంటభూములు కూడ పాడయాయనీ, సోవియట్ సైనిక శాఖ పత్రిక "రెడ్‌స్టార్" నేడు వెల్లడి చేసింది.

"నవ చైనా వార్తా సంస్థ" కూడా ఇదే విషయాన్ని వెల్లడి చేసి చైనా "రెడ్‌క్రాస్" సంస్థ తన తీవ్ర నిరసన ప్రకటించిందని, తెలిపింది.

ఈ విధంగా అమెరికావారు ప్రయోగించిన విషపదార్థాలకు బలి అయి అయిదువేలమంది ప్రజలు చనిపోయారనీ, పంటలు పాడయాయనీ 'నవచైనా వార్తాసంస్థ' తెలిపింది.

ఉత్తర వియత్నామ్‌లో వేలకొలది ప్రజలు బహిర్గతమైన ప్రదర్శనల ద్వారా తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారని ఈ వార్తా సంస్థ తెలిపింది.

'రెడ్‌స్టార్' పత్రిక ఇలా రాసింది:

"అమెరికా వారు ప్రయోగించిన విషవాయువులు సోకి వేలాది స్త్రీలు, శిశువులు యమయాతనలనుభవించి చనిపోతున్నారన్న వార్తలు విని, తమ ఈమారణ సాధనాల పాటవానికి ఆనందిస్తున్న వాయ అమెరికాలో ఉన్నారు."

మహాభయంకరమైన 'డి. బి' విషవాయువును లక్షలాది ప్రజలపై ప్రయోగించేందుకు అమెరికా నిలవచేస్తున్న విషయాన్ని కూడా 'రెడ్ స్టార్' బయట పెట్టింది.

దక్షిణ వియత్నామ్ గెరిల్లా దళాలపై అమెరికావారు విషవాయువును ప్రయోగిస్తున్నారన్న వార్త నిజంకాదని వాషింగ్టన్‌లో అమెరికా సైనికాధికారులు ప్రకటించారు

చెట్లు ఆకులు రాలిపోయేలా చేసే వాయువును మాత్రమే తాము ప్రయోగిస్తున్నామనీ, అడవుల్లో దాగిఉండే గెరిల్లాలను కనిపెట్టడంకోసమే ఇలా చేస్తున్నామనీ, ఈ వాయువు మనుషులకు ఏమీ ప్రమాదకరం కాదనీ, వారన్నారు.

సిరియాలో నాజర్ అనుకూల వర్గాల ప్రాబల్యం

బీరూట్, మార్చి 9

సిరియాలో సోషలిస్టు బాత్ పార్టీ నాయకుడు సాలాబితార్ ప్రధానిగా ఏడ్గురితో కొత్త మంత్రివర్గంలో ఇరవై మంది మంత్రులున్నారు. వీరిలో బితార్‌తో సహా పదిమంది సోషలిస్టు బాత్ పార్టీకాగా, నలుగురు యూనియనిస్టు సోషలిస్టులు. వీరు నాజర్ అనుకూలురని లెక్క.

బితార్ వయసు 51 సంవత్సరాలు. టాంగీర్స్ మెడలుకుని అరేబియా సింధుశాఖవరకు ఉన్న అరబ్బు దేశాలన్నీ ఏకంకావాలన్నది ఈపార్టీలక్ష్యం.

సిరియా ఐక్యఅరబు రిపబ్లిక్‌లో భాగంగా ఉన్న రోజుల్లో బితార్ సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉండేవారు. అంతకుముందు విదేశాంగ మంత్రిగా ఉండేవారు. 1959 డిసెంబరులో ఆయనా, మరి ముగ్గురు సోషలిస్టు బాత్ పార్టీవారూ రాజీనామా ఇచ్చారు సిరియాపట్ల నాజర్ ప్రభుత్వం అనుసరిస్తూన్న విధానాలపై నిరసనగానే వారు రాజీనామా ఇచ్చారు.

సిరియాలో ఇప్పుడేర్పడిన కొత్త మంత్రివర్గం, తూర్పులో నాజర్ అనుకూల ఆయుధపుత్రుడు "సోషలిస్టు సంస్కరణల

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రదేశ చేనేత సహకారసంఘము
విజయవాడ -
'కోఆపరేటివ్ ఫాబ్రిక్స్'
గొప్ప తగ్గింపు
చేనేత వస్త్రముల అమ్మకముపై ప్రత్యేకతగ్గింపు
రూపాయికి 10 న. పై రిబేటు
మార్చి 1 వ తేది నుండి 15 వ తేదివరకు మాత్రమే

ఆంధ్రదేశ మందంతటను, ఇతర రాష్ట్రములలో గల మా విక్రయశాలలందును, రాష్ట్రములోని అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములు చేయు చిల్లర అమ్మకములపై ఈ ప్రత్యేక రిబేటు ఇవ్వబడును.

టోకు అమ్మకములపై రూ. 1 8 6 న పై రిబేటు ఇవ్వబడును

ఈ అవకాశమును ఉపయోగించుటకుగాను ఈ 15 దినములు మా పాపులన్నియూ తెరచి ఉంచుచున్నాము

కుటుంబంలో అందరికి తగిన నేతచీరెలు, ధోవతులు, షర్టింగులు, దుప్పట్లు క్యాలెండరు చేయబడిన లాంగ్‌క్లాత్ మల్లులు, చెక్ షర్టింగులు వగైరా రకములు విక్రయించబడుచున్నవి వాటిని విరివిగా కొని చేనేతను ప్రోత్సహించ ప్రార్థన.

విశాలాంధ్ర

అవినీతి

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్య నిర్వాహక వర్గ సమావేశం పరిపాలనలో అవినీతి, బంధుప్రీతి పెచ్చరిల్లుతున్న విషయమై మొన్న తొమ్మిదో తేదీన చర్చించినట్లు తెలుస్తూంది. అవినీతి అనే జాడ్యం క్రిందిస్థాయిలోనే గాక, పైస్థాయిలో కూడా ఉన్నదని రాజస్థాన్‌కుచెందిన శ్రీ హెచ్. సి. మాథుర్ అన్నట్లు తెలుస్తూంది ఎన్నికల ఫండుకు పరియైన లెక్కలు చూపించాలని, పారిశ్రామిక వేత్తల నుండి ముఖ్యమంత్రులు ఎన్నికల నిధికి డబ్బు తీసుకోరాదనీ, అలా తీసుకోవడంవల్ల ఆ విరాళా లిచ్చిన వారిప్రభావానికి వారు లోనవుతారనీ శ్రీ మాథుర్ హెచ్చరించారు కొన్ని లంచగొండి వ్యవహారాలను ఉదహరిస్తూ, శ్రీ మహావీరత్యాగి, వారిని తీవ్రంగా శిక్షించాలన్నారు, ఎంత ఉన్నతపదవిలో ఉన్నా అవినీతికి పాల్పడ్డాడని రుజువైన ఉద్యోగిని శిక్షించాలని పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ అన్నారు ఇంకా అవినీతికి పాల్పడ్డఉద్యోగులపై తీవ్రమైన కఠినశిక్ష విధించాలని కోరుతూ అనేకమంది మాట్లాడారు.

ప్రధాని నెహ్రూసైతం పరిపాలనాయంత్రంలో అవినీతి ఉన్నమాట నిజమేకాని, తరచుగా అ ఘటనలు అతిశయోక్తికూడినవని అన్నారు అయితే ఇలా వచ్చే ఆరోపణలలో ఎక్కువభాగం పి.డబ్ల్యు డిపార్టుమెంటుకుచెందినవని ప్రధాని నెహ్రూ అన్నారు అన్నిటికన్నా అధ్వాన్నమైన విషయం బంధుప్రీతి అన్నారు ఇంతేగాక కొందరు రిటైర్ అయిన ఐ సి యస్. ఉద్యోగులు ప్రయివేటు కంపెనీలలోచేరి తమ పాత స్నేహాన్ని, పరిచయాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వోద్యోగులపై తమ పలుకుబడిని ఉపయోగించుతున్నారని ప్రధాని నెహ్రూయే అంగీకరించారు.

పరిపాలనా యంత్రంలో ఎంత అవినీతి, బంధుప్రీతి ప్రబలిందో కాంగ్రెస్ నాయకులు పాక్షికంగానైనా అంగీకరించినపైవిషయాలను బట్టి తెలుస్తుంది బిళ్ళ బంట్రోతు మొదలు అందల మెక్కినఅయ్యల వరకు చేతులుచాపుతున్నవిషయం ప్రజలు కళ్లారా చూస్తున్న నిత్య సత్యం. లక్షల కొలది రూపాయలు బొక్కసం నుండి జాళీ అవుతున్నా, పక్కా రోడ్డు పదిరోజులకే గుంటలు పడిపోతున్నది గృహప్రవేశమన్నా కాకముందే ఇండ్లగోడలు బీటలు వారుతున్నాయి వంతెనలు వరదల పాలూ, డబ్బు కంట్రాక్టర్ల పాలూ ఔతున్నాయి. అవినీతి నిరోధకశాఖ లెన్ని ఉన్నా, ఎన్ని కొత్తకొత్త శాఖలను లంచగొండితనం రూపుమాపడానికి సృష్టిస్తున్నా, ఇవి అంతరించిపోనేలేదు ఎవడైనా "పత్రెకాలపు" మనిషి ఏ అవినీతిపరుణ్ణో పట్టుకొంటే, అ మర్నాడే పైవారి కటాక్షవీక్షణాలతో విడుదల అవుతాడు పైగా ఇలా చేసినందుకు అతనికి బదిలీయో, బర్తరఫో వచ్చినా ఆశ్చర్యపడనవసరంలేదు. లోకం కోడైకూసి ఇలాంటి సత్యాలను పత్రికలు వ్రాస్తుంటే, అవి రుజువుచేయాలని మహావీరత్యాగి అంటున్నారు. అలా రుజువు చేయలేకపోతే ఆ పత్రికలపై చర్యతీసుకోవాలంటున్నారు. లంచగొండితనం, బంధుప్రీతి, అశితపక్షపాతం గురించిన ఘటనలు వాస్తవమైనా, వాటిని నిరూపించడానికి సామాన్య వ్యక్తికి స్తోమతు ఉండటం కష్టం పావలా డబ్బులతో తన పబ్బం గడిచిపోతుంటే ఈ యాతన అంతా ఎందుకనేచిల్లరమామూళ్ళిచ్చేవారి మాట అటుంచండి తానిచ్చి వందలో, వేలో తిరిగి ఒకటికి రెండు మూడు రెట్లు పెరిగి తన జేబులోపడుతాయనే ధీమాతోఇచ్చేవాళ్ల లంచాల విషయమే ఆలోచించాలి అయితే ఈ పెద్ద మొత్తాలిచ్చేవారు, పుచ్చుకొనేవారు తగు జాగ్రత్తలుతీసుకొనవనేతీసుకొంటారు ప్రతి ఘటన రుజువు చేయమనడంతేలికే కావచ్చు గాని, చేయడం అంత తేలిక గాదు ఆ పని చెయ్యవలసింది అవినీతికి పాల్పడని వారెవరైనా ఉంటే - ఆ పాలక వర్గాలే "గొరంతను కొండంతలు చేస్తున్నార"ని ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూ అనడం విచారకరం ఇతర దేశాలలోవలె గాక పెద్ద గందరగోళం లేవనెత్తుతున్నారని కూడా ప్రధానినెహ్రూ అన్నారు.

నిజమే. ఇతర దేశాలలోవలె ఇక్కడకూడా గుట్టు చప్పుడు గాకుండా, అవినీతి, లంచగొండితనం కఠినంగా అణచివేయబడితే, ఇక్కడ "కాకిగోల" చేయాల్సిన పని వుండదు

పాలకుల మనస్తత్వాన్నిబట్టి పరిపాలనా ఉద్యోగులూ ప్రవర్తిస్తారు రొటు మెత్తనివాడుకాకుండా సమర్థవంతుడైనపుడే గుర్రం పరిగ్గా దౌడు తీస్తుంది.

అందువే మొదట పాలకవర్గ పార్టీ, మంత్రివర్గాలు, తమలో ఉన్న కుళ్ళును ప్రక్షాళనం చేసుకొని ఆదర్శవంతులై మెలగాలి అపుడే స్వార్థపరులైన లంచగొండులను, ప్రజల సొమ్మును మింగే పానకాల రాయళ్ళను కఠినంగా శిక్షించ వీలౌతుంది కేవలం నైతిక సూత్రాల వల్లింపు వలన పనులు జరగవు సామాన్య ఉద్యోగుల ఆర్థిక స్థాయిని పెంచడం, తాము ఆదర్శంగా ప్రవర్తించడం, సామాన్య ప్రజల గోడును వినింపుకొని, వారి అవసరాలను తక్షణం తీర్చడానికి యత్నించడం - ఇది జరిగినప్పుడే అవినీతి రూపుమాపడానికి వీలౌతుంది బంధుప్రీతిగాని, పార్టీ వివక్షగాని చూపకుండా, అవినీతికి, లంచగొండి తనానికి తాము దూరమన్న విషయం ప్రజలలో గాఢంగా మంత్రులు తమ రుజు ప్రవర్తన ద్వారా నిరూపించుకోవాలి అనాడే ఎంతటి పెద్ద ఉద్యోగులైనా, సమాజంలో ఎంత పలుకుబడిగల ధనాఢ్యులైనా లంచాలకు కక్కుర్తి పడటంగాని, లంచంపెట్టివశపరచుకోడంగాని సాధ్యంకాదు.

కేవలం సంఘాలపైన సంఘాలు, దర్యాప్తులపైన దర్యాప్తులు సాగించడంవల్ల లాభంలేదు ముఖ్యంగా అత్యవసర పరిస్థితి పేరిట నేడు ప్రతి చిన్నవిషయంలోనూ అవినీతి పెచ్చరిల్లడానికి అవకాశాలు లేకపోలేదు అందుచే ప్రభుత్వం మరింత జాగరూకతతో మెలగాలి ప్రజల జీవనస్థాయిని పెంచి, వారి కష్ట నిష్ఠూరాలను పంచుకొంటున్నామనే విశ్వాసం పాలకులు వారిలో కలించినవాడు అవినీతిని రూపుమాపడం ఏమంత కఠినమైన విషయం కాదు

తిరిగి రేపు సమావేశం కానున్న పార్లమెంటరీ కార్యవరం ప్రజా విశ్వాసాన్ని చూరగొనే నిర్ణయాలు చేయాలని ఆశిస్తున్నాం.

సైప్రస్ మహాధ్యక్షుని ఆగ్రా పయనం

న్యూఢిల్లీ, మార్చి 10

సైప్రస్ ఉపాధ్యక్షులు డాక్టర్ కుచక్ యీరోజు ఢిల్లీనుండి ఆగ్రా బయలుదేరి వెళ్ళారు

ఆయన మన రాజధానిలో మూడు రోజులు గడిపారు.

'సరిహద్దు పరిస్థితి ఏమంత అభివృద్ధి చెందలేదు

అప్రమత్తత అవసరమని కేంద్ర హోం మంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 9

చైనా-భారత సరిహద్దు విషయంలో మొత్తం మీద పరిస్థితి ఏమంత అభివృద్ధి కరంగా లేదనీ, అంచేత ప్రజలు అప్రమత్తులై వుండాలనీ కేంద్రప్రభుత్వ హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ప్రజానీకానికి ఉద్బోధించారు

సచివాలయ శిక్షణ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ, ప్రస్తుత పరిస్థితిని మనకు ప్రయోజనకారిగా మార్చుకొనటం అవసరమని శ్రీ శాస్త్రి హెచ్చరించారు.

మన రక్షణశక్తిని పెంపొందించుకొనడానికి ప్రస్తుతం మన శాస్త్రవేత్తలు కృషిచేస్తున్నామనడంలో తనకు సందేహంలేదని, అయితే ఈ విషయంలో ఇంకా జరగవలసిన కృషి చాలా వున్నదనీ ఆయన అన్నారు

భారతదేశం శాంతికాముక దేశమని, ఇతరులపై దాడిచేయాలన్న తలంపు మనకు లేదని ఆయన చెప్పారు.

శేషాలో చైనా సైనిక దళాలు ఉపసంహరించుకొన్న విషయం వాస్తవమేనని, అయితే వారు ఇప్పటికీ కొలంబో ప్రతిపాదనలను అంగీకరించలేదని హోం మంత్రి పేర్కొన్నారు

భారతదేశం చైనాపై యుద్ధం ప్రకటించాలని చెప్పేవారి విషయం ప్రస్తావించి, వారి దృక్పథం సంకుచితమైనదని శ్రీ శాస్త్రి చెప్పారు.

చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంవల్ల పరిస్థితిలో మార్పు వచ్చిందని, ప్రత్యేకించి ఈ సమయంలో ఈ ఒప్పందం జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు.

కాశ్మీర సమస్యపై కేవలం కలకత్తాలో జరగనున్న దర్శనకు మన ప్రతినిధిబృందం తప్పకుండా వెళుతుందని, ఈ చర్చలకు మనం విఘాతం కలుగజేయబోమని హోం మంత్రి పార్లమెంటులో అన్నారు.

ఇటీవల తన నేపాల్ పర్యటన విషయం పేర్కొంటూ, తన పర్యటన ఫలప్రదమైనదని తానే చెప్పాల్సివస్తున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

నెల్లూరు జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షుని అక్రమచర్యలు

కొన్ని నిజమేనని, అవి సరిదిద్దబడ్డాయని శాసన మండలిలో ప్రణాళికామంత్రి డా.చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 9

నెల్లూరుజిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షుడు తాను 27 నెలల అధ్యక్షుడి పదవీ కాలంలో చేసిన అక్రమ బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన కొన్ని సంఘటనలు ప్రభుత్వం దృష్టి తేబడ్డాయని రాష్ట్ర ప్రణాళికా మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి నిన్న శాసన మండలిలో శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ప్రశ్నల పరంపరకు జవాబుగా చెప్పారు.

అయితే అప్పటి డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ ఈ విషయంపై విచారణ జరిపారని, తత్ఫలితంగా అవి సరిదిద్దబడ్డాయని ఆయన అన్నారు

పంచాయతీరాజ్ విధానం ఇంకా బాల్యావస్థలోనైనా దాటిపోనందువల్ల, ఆయన చేసిన అక్రమాలు సరిదిద్దబడినందువల్లా, ఈ విషయంలో ప్రభుత్వం ఇతరత్రా ఏ చర్యా తీసుకోలేదని ప్రణాళికా మంత్రి చెల్లడించారు

శాసనసభకు ఎన్నికైన కారణంగా, తానింకా జిల్లా పరిషత్తు అధ్యక్షుడిగానే వుంటున్నట్లు ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొన్నారని, నెల్లూరు జిల్లా పరిషత్తుకు చెందిన కొన్ని ఫైళ్లు ఈనాటికీ ఆయనవద్ద వున్నాయని కొన్ని ఫైళ్లు కనుపించటంలేదని డా॥ చెన్నారెడ్డి తెలియజేశారు.

తాళ్ళరేవు సమితిలో ఉపాధ్యాయులు

పశ్చిమ గోదావరిజిల్లా తాళ్ళరేవు పంచాయతీసమితిలో మొత్తం 280మంది ఉపాధ్యాయులున్నారని, 1961 ఏప్రిల్ 1 నుండి 1962 నవంబర్ 30 లోపుగా ఈ సమితిలో 94 మంది ప్రొమోషనుతో పాధ్యాయులు బదిలీలు జరిగాయని, రికార్డు ప్రయాణ భత్యం క్రింద రు. 463-57 నమైనా ఖర్చయ్యిందని విద్యామంత్రి శ్రీ పి. జి. రాజు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ప్రణాళిక కేటాయింపు

వచ్చేయేడు ప్రణాళికకు కేటాయించబడ్డ సొమ్ములో కోత ఉండబోదని ప్రణాళికా మంత్రి శ్రీ పి. శ్రీరాములు శ్రీ ప్రశ్నకు జవాబిచ్చారు మిగతా రెండేండ్లకు ప్రణాళికా పథకాల క్రింద కేటాయించబడ్డ సొమ్ములో కోత ఉంటుందో, లేదో ఇప్పుడప్పుడే చెప్పటం సాధ్యంకాదన్నారు

అనంతపురంలో వున్న మూడు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 1962 జనవరి నుండి పనిచేయటంలేదని నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి నేడు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గుమ్మడి విఠల్ రెడ్డి ప్రశ్నకు జవాబిచ్చారు. ఏమైనా అదీ విద్యుద్బద్ధకి బోర్డుకు సంబంధించిన సమస్యఅని ఆయన అన్నారు.

'నెల్లూరు న్యూస్' వారపత్రికలోజిల్లా కోర్టు ఉద్యోగిపై చేయబడిన ఆరోపణలు జిల్లాజడ్జి జరిపిన విచారణ దృష్ట్యా నిరాధారాలని తేలిందని న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఇండిఉపాధ్యాయ) ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అధికలాభాలపై పన్ను తగ్గింపుకు వ్యాపారుల యత్నం

న్యూఢిల్లీ, మార్చి 9

మొరార్జీ దేశాయి కొత్త బడ్జెట్‌లో ప్రతిపాదించబడిన అధికలాభాలపై పన్నులవిషయంలో కొన్ని మినహాయింపులను సంపాదించడానికి పార్లమెంటులోబీ లో వ్యాపార వర్గాలు తీవ్రంగా కృషి సలుపుతున్నాయి

సిరియా

(1 వ పేజీ తరువాయి)

వంటి వాటికి అనుసరిస్తుందని కైరోలో రాజకీయ వర్గాలవారు అనుకుంటున్నారు

ఇప్పుడు సిరియా సైన్యానికి నాయకత్వం వహిస్తున్న వారందరూ కైరో సైనిక శిక్షణాలయంలో తరిఫీదు పొందినవారే అన్న విషయం కూడా, కైరో వర్గాలకు సంతోషం కలిగిస్తూంది

సౌదీఅరేబియా, జోర్డాన్ లలోకూడా తిరుగుబాట్లు రావాలని కైరో పత్రికలు

సిరియా తిరుగుబాటు వార్తను, పెద్ద పెద్ద ఎర్రఅక్షరాలతో శీర్షికలిచ్చి ప్రచురించి కైరో పత్రికలన్నీ, తమ సంతోషాతిశయాన్ని ప్రకటించాయి

అభివృద్ధినిరోధక ప్రభుత్వాల పాలన క్రింద ఉన్న తక్కిన అరబ్బు దేశాల్లో కూడా ఇటువంటి తిరుగుబాట్లు వస్తాయని కైరోలోని దౌత్యవర్గాలవారు అనుకుంటున్నారని, ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రభుత్వవర్గాలతో చాలసన్నిహిత సంబంధాలు గల "అల్ అహ్రామ్" పత్రిక ప్రకటించింది.

జోర్డాన్‌రాజు హుస్సేన్ అప్రమత్తుడై కంగారుపడ నారంభించాడనీ, జోర్డాన్ రక్షణకై సైన్యాలను అత్యవసరంగా పంపవలసిందని బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తిని పంపారనీ, ఆ పత్రిక తన లండన్ విలేకరి పంపిన వార్తను ప్రకటించింది.

ఇటువంటి అధ్యర్థనలే సౌదీ అరేబియా యువరాజు ఫైసల్ అమెరికా ప్రభుత్వానికి పంపాడని, ఆ పత్రికా వాత్సవ్యన విలేకరి తెలుపుతున్నాడు. రక్షణకై అమెరికా సేనల్ని పంపవలసిందనికోరుతూ సౌదీఅరేబియా రాజధాని రియాద్‌లోని అమెరికా రాయబారికి ఆయన విజ్ఞప్తిని అందజేశాడని వార్త.

అధికారవర్గాలలో సన్నిహిత సంబంధాలు గల నుకోర పత్రిక "అల్ జమూరియా", జోర్డాన్, సౌదీ అరేబియాల్లో కూడా రాజకీయ ప్రభుత్వాలకు తోడ్పాటు దగ్గర పడ్డాయి అభివృద్ధి నిరోధకవర్గాలకు సానుభూతిగా ఉన్న ఈ రెండు దేశాలయిట్లూ, పాలస్తీనా ప్రాంతం స్థానంగా ఉన్న ఇజ్రాయిల్ మట్లూ, చర్చబంధం సిరియా విప్లవం తో పూర్తి అయింది" అని రాసింది.

సిరియా తిరుగుబాటు జయప్రదం అయిన వెంటనే సిరియా విప్లవ నాయకులూ, ఐక్య అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ పరస్పర అభినందన సందేశాలు పంపుకున్నారు.

అరబ్బు లీగ్‌లో ఐక్య అరబ్బు రిపబ్లిక్ పునః ప్రవేశం

కైరో, మార్చి 9

సిరియా, ఇరాక్ దేశాలలో ఇస్లాం నాజర్ అనుకూల ప్రభుత్వాలు ఏర్పడినందువల్ల ఐక్య అరబ్బు రిపబ్లిక్ అరబ్బు లీగ్ బహిష్కరణను ఇక మానుకుంటుందనికైరోలోఅనుకుంటున్నారు ఇరాక్ కూడా అరబ్బులీగ్ బహిష్కరణను అంతమొందిస్తుందని అనుకుంటున్నారు.

ఐక్య అరబ్బు రిపబ్లిక్‌నుండి చీలిపోయిన తరువాత సిరియా ప్రభుత్వం తనపై చేసిన ఫిర్యాదును అరబ్బులీగు వర్గానికి తీసుకున్నందుకు అలిగి ఐక్య అరబ్బు రిపబ్లిక్ ఆగస్టులో లీగ్‌ని బహిష్కరించింది

తనపై ఐక్య అరబ్బు రిపబ్లిక్ తెచ్చిన ఫిర్యాదును స్వీకరించిందన్న కారణంతో ఇరాక్‌లోని నెహరూ కాకిస్ ప్రభుత్వం అరబ్బు లీగ్‌ని బహిష్కరించింది

సిరియా కొత్త ప్రభుత్వానికి కువైట్ గుర్తింపు

సిరియా కొత్త ప్రభుత్వాన్ని కువైట్ గుర్తించింది.

సిరియా రాజధాని డమాస్కస్‌లో టెలిఫోన్ సంబంధాలు ఏర్పడ్డాయనీ, అక్కడంతా ప్రశాంతంగా ఉన్నటు వార్త అందిందనీ, ఇరాక్ వార్తా సంస్థ ప్రకటించినట్లు డమాస్కస్ వార్త.

తిరుగుబాటు దారులకు సాయం చేయడానికి ఈజిప్ట్ సేనల సంసిద్ధత

సిరియాలో ఇతర దేశాల వారు ముఖ్యంగా ఇజ్రాయిల్ వారు జోక్యం కలిగించుకునే పరిస్థితిలో, సిరియాతిరుగుబాటు దారులకు సాయంచేయడం కోసం ఐక్య అరబ్ రిపబ్లిక్ సాయుధబలాలను సర్వ సంసిద్ధం చేశారని, కైరోలో అధికారవర్గాల వారు తెలిపారు.

సిరియాపై జరిగే ఏ దురాక్రమణ పైనా సరే తనపై జరిగే దురాక్రమణగా పరిగణిస్తానని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రకటించింది.

సిరియా తిరుగుబాటు స్వభావానికి కైరోలో అభిజ్ఞవర్గాలవారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్.టి.సి. సిబ్బందిపై బళ్లవారి దౌర్జన్యం

విజయవాడ సమీపంలోని విద్యానగరం వద్ద కండక్టరును చావమోదిన వైనం

విజయవాడ, మార్చి 10

నిన్న సాయంత్రం విజయవాడనుండి పైలవరం వెళ్లే ఆర్. టి. సి బస్ నెం. 1703 గల డ్రైవరు, కండక్టర్లపై విద్యానగరం సమీపంలో తుమ్మకంపబళ్ల వాళ్ళు దౌర్జన్యంచేసి కండక్టరును కర్రలతో చావ మోదారు. డ్రైవరుకు కూడా కొద్ది దెబ్బలు తగిలినవి బస్సును అక్కడ నుండి కదలనీయకుండా అడ్డు తగిలారు. డ్రైవరు అక్కడనుండి పారిపోయి కొండపల్లి పోలీసు స్టేషనుకు రిపోర్టుచేయగా పోలీసు వారు వచ్చి కొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అతణ్ణి జేర్చారు ఈ సంఘటనను చూచిన ప్రయాణీకులుచాలాఆందోళనచెందారు. కార్మికులలోకూడఈసంఘటనఆందోళన కలిగిస్తున్నది ఆర్ టి. సి. సిబ్బందిపై ఇలాటి సంఘటనలు ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. పోలీసువారు వెంటనే పరిస్థితిపై చర్య తీసుకోవలసినదిగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు. (వి. వి.)

విజయవరి వద్ద ఫారెస్టుబంజర్ల పట్టాకై విజ్ఞప్తి

వందమంది కుటుంబాల అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 10

మిర్యాలగూడెం తాలూకాలోని విజయపురివద్ద గల ఫారెస్టు బంజర్లను పట్టాకివ్వవలసిందిగాతోపుగా నాగార్జున సాగర్ వద్ద పనిచేసే వందమంది వ్యవసాయ కార్మికుల కుటుంబాల తరపున కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి, కార్మిక నాయకుడు శ్రీ మోటూరు పరంధామయ్యగారలు ఈ నెల 8న రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డికి, వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డికి విజ్ఞప్తిపత్రం పంపించారు.

ఈ భూములు చెట్లు పెంచడానికి ఉపయోగపడవనీ, వీటిని సాగుచేసేందుకు ఎటువంటి అధ్యంతరం వుండనవసరం లేదని, రెవిన్యూ అధికారులే గాక, అటవీ శాఖాధికారులు కూడ అంగీకరించారని విజ్ఞప్తి పత్రంలో చెప్పారు.

లోగడ ఈ సమస్యపై అధికారులకు, ముఖ్యమంత్రికి, ఇరిగేషన్ మంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పించినప్పటికి, వారి లాంటి చర్య తీసుకోలేదనీ తక్షణ మే ఈ భూములను పట్టాకిచ్చి ప్రారంభం నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని చేస్తున్న తమ్ము ఆదుకోవాలని ఈ కుటుంబాలవారు కోరారు.

భారత-పాక్ సరిహద్దులో జనపనారపంటపై నిషేధం

న్యూఢిల్లీ, మార్చి 9.

జనపనారను దొంగతనంగా చేరవేయడాన్ని అరికట్టే ఉద్దేశంతో పాకిస్తాన్ ప్రభుత్వం భారత-పాక్ సరిహద్దులో పంట అయిదు మెళ్ళమేర ప్రాంతంలో జనపనారను వేయడాన్ని నిషేధించాలని అనుకొంటున్నది.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మహాభాయిషా తెలియజేశారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ సరిహద్దులో జనపనారను చేరవేస్తున్న కారణంగా భారతీయ జనపనార ధరల్లో మాంద్యం ఏర్పడిందనీ, దీని విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం కూడా సమానంగానే ఆందోళన చెందుతున్నదనీ ఆయన తెలిపారు.

బడినాయా!

జవాబు. ప్రజాక్షేమం దృష్ట్యా విషయాలను చెప్పదలచలేదు.

మరికొన్ని ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ ఒక కార్మికసంఘ కార్యాలయంలో వైనా ప్రధానమంత్రి ఫోటో గలదనీ, చర్యను తీసుకోకముందే ఆ ఫోటో తీసివేయబడిందని చెప్పారు.

శ్రీ మూకయ్య తేవార్ (ఫార్వర్డ్ బ్లాకు): కమ్యూనిస్టు శాసనసభ్యుడైన శ్రీ కళ్యాణసుందరం ఆరోగ్యంబాగులేని దృష్ట్యా, ఆయనను జైలునుండి విడుదల చేయడానికి ప్రభుత్వం చర్యలను తీసుకొంటుందా?

మంత్రి శ్రీ కళ్యాణసుందరంను కడలూరు జైలు నుండి మద్రాసు జేయిలుకు మార్చ వలసిందిగా ఆర్డరు జారీచేశాం దీనివలన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందడానికి వీలవుతుంది ఆరోగ్య దృష్ట్యా ఆయనను విడుదలచేయాలని డాక్టర్లు సలహాఇస్తే దానిని అమలు ప్రభుత్వం పరిశీలించుతుంది

పరిపాలనావ్యవహారాల్లో అవినీతి, లంచగొండితనం, బంధుప్రీతి

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 9

పరిపాలనా వ్యవహారాల్లో లంచగొండితనం విపరీతంగా సాగుతున్నదని ఫిర్యాదులు వస్తున్నమాట నిజమేనని, అయితే ఆ ఫిర్యాదుల్లో తరచు అతిశయోక్తులు వుండటం కద్దని నేడు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గసమావేశంలో శ్రీ నెహ్రూ అన్నారు.

బిటిష్ మొదలుగాగల ఇతర దేశాల్లో ఎన్నికల నిధులను స్వీకరించడం లంచగొండితనం, అవినీతికి సంబంధించిన కూడా మానివేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ సీనియర్ సభ్యుడు శ్రీరుద్రహవీరత్యాగి మాట్లాడుతూఉన్నత అధికారవర్గాల్లో లంచం తీసుకొన్న కేసులను ఘటనలను ఉదహరించి, అందుకు సంబంధించిన వారిపైకఠినమైన చర్యలను తీసుకోవాలని కోరారు

కొంతమంది మంత్రులు లంచగొండితనానికి పాల్పడినట్లు కొన్ని పత్రికలు ప్రచురించాయనీ, అందుకు సంబంధించిన మంత్రులు తమ నిజాయితీని రుజువు చేసుకోవలసి వుంటుందేగదా కూడా ఆయన సవాలు చేశారు ఆలా వారు తమ నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకొంటేనే తప్ప ఆ మంత్రులపై దర్యాప్తులను తీసుకోవలసి వుంటుందన్నారు.

పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ మాట్లాడుతూ లంచగొండితనానికి పాల్పడినట్లు రుజువైతే అతడు ఎంతటి ముఖ్యమైన పదవిలో వున్నప్పటికి కఠినంగా శిక్షించాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం అవినీతికి అతీతంగా వున్నదని యిప్పటి వరకు ప్రజలు భావించుకున్నారనీ, అయితే ఆ విశ్వాసం ప్రజల్లో తగ్గితే చాలా దుష్ఫలితాలు వుండగలవని ఆయన అన్నారు.

సభ్యుల ప్రసంగాల అనంతరం పార్టీ కార్యవర్గం ఇతర దేశాల్లో, ముఖ్యంగా స్వీడన్, న్యూజిలాండ్‌లలో లంచగొండితనం నిర్మూలనకు ఏ యే పద్ధతులను అనుసరించారో గమనించాలని పరిపాలనా వ్యవహారాల్లో ప్రజలకు తగినంత విశ్వాసాన్ని కలిగించేందుకు గానులంచగొండితనం నిర్మూలనకు తగిన యంత్రాంగాన్ని నెలకొల్పాలనే అభిప్రాయాన్ని చాలమంది సభ్యులు వెలిబుచ్చారు.

అయితే ఈ సమస్యపై యింకా చర్చలు ముగియ లేదు.

కార్యవర్గం మార్చి 12 వ తేదీన సమావేశమై జనరల్ బడ్జెట్‌ను, పన్నుల ప్రతిపాదనలను, ప్రభుత్వ బంగారం కంట్రోలు చర్యలను గురించి చర్చించుతుంది.

త్యాగరాజే నేపాలు రాజదంపతులు భారతదేశంలో అధికార పర్యటనజరుపుతారు.

'ప్రణాళికలో సాంఘిక సంక్షేమ దృష్టి అవసరం'

—శ్రీమన్నారాయణ

న్యూఢిల్లీ, మార్చి 9

మన ప్రణాళికల నిర్వహణలో కేవలం పురోగతిని సర్వతోముఖం చేయడంపైన కేంద్రీకరించడమే సరిపోదనీ, సంఘ సంక్షేమ పథకంగా దాన్ని నిర్వర్తించుకోవాలనీ, ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ మన్నారాయణ నేడిక్కడ, ఆర్థిక సమస్యల పరిశోధన జాతీయసంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

అత్యవసర పరిస్థితి ఏర్పడిన దశలో ఆర్థికసమస్యలపై జరిగిన ఈ గోష్ఠిలో ప్రణాళికాసంఘదలి సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. మండలి మాజీ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీమన్నారాయణ తమ ఉపన్యాసంలో, ప్రస్తుత ప్రణాళికలోని మౌలిక సంవత్సరంలో అత్యవసరం కాని ప్రణాళికపై వ్యయాన్ని కేంద్రంలో రు 61 కోట్ల మేరకు, రాష్ట్రాలలో రు 81 కోట్ల వరకు కోత పెట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రణాళికలోని మొదటి రెండేండ్లలోనూ వ్యవసాయ రంగంలో సరైన ఫలితాలు రానందున మూడవ సంవత్సరంలో సైనా యీ రంగంపై యితోధిక శ్రద్ధతో కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు అందుకని గ్రామ సేవకులంతా వ్యవసాయ ఉత్పత్తిని పెంచే కార్యక్రమం పై కేంద్రీకరించాలని నిర్ణయించబడిందనీ, ఏప్రిల్ - మే నెలల్లో వ్యవసాయ నిపుణులు వివిధ సమాజ వికాస కేంద్రాలలో పర్యటించి, వానికి సంబంధించిన సాధక బాధకాలను అధ్యయనం చేయాలని నిర్ణయించబడిందని అన్నారు.

శ్రీ వి. కె ఆర్. వి. రావ్ కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించారు అధికలాభాల పన్నును సమర్థించుకూ, స్వల్ప ఆదాయాలు కల్గినవారికి యింకాస్త కొంత సంతృప్తి కల్గుతుందని చెప్పారు. అత్యవసరంగాని వస్తువుల వాడుకను తగ్గించడానికి, పన్నుల విధింపుతో డ్డుతుందన్నారు

సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త శ్రీ జె ఆర్ డి తాతా అధికలాభాల పన్నును వ్యతిరేకించారు.

ప్రణాళికా సంఘదలి సభ్యుడు శ్రీ సి యం త్రివేది మాట్లాడుతూ, ప్రస్తుత ప్రణాళికలో విద్యుచ్ఛక్తి నీటిపారుదల, వ్యవసాయం, రవాణా, ఖనిజ పరిశ్రమలకు ప్రాముఖ్యత యివ్వడానికి నిర్ణయించబడిందన్నారు.

ఇంపీరియల్ కెమికల్ పరిశ్రమ అధ్యక్షుడు శ్రీ ఫౌన్సర్, మరో ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ టి టి కృష్ణమాచారలు కూడా యీ గోష్ఠిలో ప్రసంగించారు.

రాజాజీ ప్రచారం దేశ ప్రయోజనాలకు నష్టం

మద్రాసు శాసనసభలో మంత్రి వెల్లడి

మద్రాసు, మార్చి 9

రాజాజీ ప్రచారం జాతీయప్రయోజనాలకు నష్టంకలుగజేసే స్వభావం కలిగివుందని నిన్న మద్రాసు శాసనసభలో అర్థికమంత్రి, సభానాయకుడు అయిన శ్రీ యమ్ భక్తవత్సలం అన్నారు

వారు ఎవరైనప్పటికీ, అవి ఏ పార్టీలైనప్పటికీ దేశప్రయోజనాల కనుగుణ్యంగా అందరూ వ్యతిరేకించేటట్లు ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకొంటున్నదని ఆయన చెప్పారు.

స్వతంత్రప

కమ్యూనిస్టు నాయకుల విడుదలకు విజ్ఞప్తి

విజయవాడలో 29 సంస్థలూ, 13 గ్రూపు కౌన్సిలర్లచే ప్రభుత్వానికి టెలిగ్రాములు

విజయవాడ, మార్చి 9

కమ్యూనిస్టు నాయకులను సత్వరమే విడుదల చేయవలసిందిగా విజయవాడలో 29 సంస్థలూ, పదముగురు మునిసిపల్ కౌన్సిలర్లూ నేడు రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు టెలిగ్రాములిచ్చారు

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు కౌన్సిల్, పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యాన డిటెన్యూ లుగా కమ్యూనిస్టు, ట్రేడ్ యూనియన్ నాయకులను విడుదల చెయ్యాలని ఇచ్చిన ఆందోళన కార్యక్రమ నిలుపు పనుసరించి, ఈ క్రింద పుదహరించిన ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంస్థలు, పుర ప్రముఖులు, స్థానిక కౌన్సిలర్లు, కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి, పార్లమెంటు కమ్యూనిస్టు గ్రూపు నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్, ఆంధ్రప్రదేశ్ శాసనసభా ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి అరుణ కమలు జేలిగార్లకు టెలిగ్రాములు యిచ్చారు. ఇందులో కమ్యూనిస్టు నాయకులను వెంటనే విడుదల చెయ్యాలని కోరారు.

విజయవాడ సిటీ కమ్యూనిస్టు కౌన్సిల్, సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్, ఆంధ్రా పి. డబ్ల్యు. డి వర్కర్సు యూనియన్ సీతానగరం, సదరన్ రైల్వే లైసెన్సుడు పోర్టర్సు యూనియన్ విజయవాడ, ఆంధ్రా మున్సిపల్ లోకల్ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ, ఫైర్ వుడ్ వర్కర్సు యూనియన్, ఆంధ్రా మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ బ్రాంచి, ఫ్యాక్టరీ లేబరు యూనియన్, ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్, విజయవాడ, సైకిల్ రిక్షా వర్కర్సు యూనియన్, ముతా కార్మిక సంఘం, చుట్టల పనివారల సంఘం, లారీ ముతా కార్మిక సంఘం, అల్యూమినియం వర్కర్సు యూనియన్, బిల్డింగ్ వర్కర్సు యూనియన్, ఆర్. టి సి. వర్కర్సు యూనియన్ విజయవాడ, కృష్ణాజిల్లా మోటారువర్కర్సు యూనియన్, ఆటో మొబైల్ వర్కర్సు యూనియన్, పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం, అంబేద్కర్ నవజవాన్ వించిపేట, తిలక్ యువజనసంఘం, అజయ్ యువజన సంఘం, మిత్రబృందం సామరంగంచౌక్, ఆంధ్రాపిమెంటు కంపెని ఎంప్లాయీస్ యూనియన్, హోటలువర్కర్సు యూనియన్, కాతాస్టీలు ప్రొడక్ట్సు మజ్దూర్ యూనియన్ రామవరప్పాడు, పట్టణ విద్యార్థి ఫెడరేషన్.

దక్షిణరైల్వే ఎంప్లాయీస్ యూనియన్, విజయవాడ బ్రాంచి, రైల్వే కార్మిక నాయకులు శ్రీ ఆనందన్ నంబియార్ మున్నగు ట్రేడ్ యూనియన్ నాయకుల విడుదలను కోరుతూ, హోమ్ మంత్రికి టెలిగ్రాం పంపించారు.

ఆంధ్రరాష్ట్ర ఎలక్ట్రిసిటీ పనివారల సంఘం తమ సంఘ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీ బాలాజీదాసుగారి విడుదల కోరుతూ టెలిగ్రాములిచ్చారు.

పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు

పొన్నం వీరరాఘవయ్య (అడ్వకేటు), ఉప్పలపాటి రామచంద్రరాజు, గుజ్జారి ఎల్లారావు, మన్నం శాసరయ్య, గొట్టిముక్కల రావు, సంపర తాత్తబ్బాయి, అండిమాని బ్రహ్మయ్య, టి శ్రీనివాసాధం (అడ్వకేటు), అడుసుమిల్లి రామచంద్రరావు, చలసాని వెంకటరత్నం, శీరపు అప్పారావు, శ్రీమతి సుందరమ్మ గార్లు 12 వ వార్డు పార్టీ కార్యకర్త శ్రీ అబ్దుల్ సత్తార్ గారు నాయకుల విడుదలను కోరుతూ టెలిగ్రాము యిచ్చారు

ఇరాక్ కమ్యూనిస్టు నాయకులకు ఉరి

బాగాద్, మార్చి 9

ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మహమ్మదు హుస్సేన్ ఆబూహెలియా, హుస్సేన్ ఓలీవాలను నేడు ఉరితీశారు

ఆయుధాలు కలిగివున్నారనీ 'అరాచక శక్తులను' రెచ్చగొడుతున్నారనీ, పౌరులనూ, సైనికులనూ చంపారనీ వారి మీద ఆరోపణలు చేశారు

జీప్ ప్రమాదంలో కళాకారుల బృందం

గుంటూరు, మార్చి 9

నేడు ఒంగోలు - చిలకలూరిపేటల మధ్య రక్తి కన్నీరు నాగభూషణం బృందం ప్రయాణంచేస్తున్న జీప్‌లో ఒకటి ప్రమాదానికి గురయై పదిమందికు గాయపడారు వారిలో ముగ్గురి స్థితి ప్రమాదకరంగా వుందని వార్త. ఈ బృందం నేటిరాత్రి టంగుటూరులో "పాపం పండింది" నాటకం ఆడేటందుకు వెడుతూంది

జీప్‌లో నాటకానికి సంబంధించిన పరికరాలుకూడా వున్నాయనీ, అవన్నీ పూర్తిగా ధ్వంసం అయినాయనీ తెలుస్తూంది.

సిరియా ప్రధానిగా సాలా బితార్

బీరుట్, మార్చి 9

సిరియాలో సోషలిస్టు-బాత్ పార్టీ నిర్మాతలలో ఒకరూ, మాజీ విదేశాంగ మంత్రీ అయిన 'సాలా బితార్'ను ప్రధాన మంత్రిగా ప్రకటించారు సిరియా విప్లవ నాయకులు కర్ఫ్యూను మరింత గట్టిపరచారు.

నిన్న విప్లవం వచ్చాక సాయంకాలం నాలుగు గంటల నుంచి ఉదయం 10 గంటల వరకూ ప్రకటించిన కర్ఫ్యూను మధ్యాహ్నం 1 గంటనుంచి ఉదయం 10 వరకూ పెంచారు.

నేడు నియమించబడిన మంత్రి మండలిలో 20 మంది సభ్యులున్నారు. వారిలో సోషలిస్టుల దధిక సంఖ్య.

సిరియా నూతన ప్రభుత్వానికి గుర్తింపు

ఆల్జీర్సు, మార్చి 9

ఈవేళ ఆల్జీరియా ప్రభుత్వం సిరియాలో ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని అధికారయుతంగా గుర్తించింది

నూతన సిరియా ప్రభుత్వాధినేత సాలాబితార్‌కు ఆల్జీరియా ప్రధానమంత్రి అహమ్మద్ బెన్ బెల్లా తంతి పంపుతూ "సిరియాలో వచ్చిన విప్లవం అరబ్ ప్రజలలో విశ్వాసాన్ని దృఢపరచగలదని విశ్వసిస్తున్నాన"న్నారు.

మాజీ సర్వసేనాని అరెస్టు

తునుసుబాటు జరక్కముందు సిరియాలో రక్షణశాఖ మంత్రిగానూ, సర్వసేనానిగానూ ఉన్న మేజర్ జనరల్ అబ్దుల్ కరీమ్ జాకర్దీన్‌ని అరెస్టు చేశారని రేడియో ప్రకటన తెలిపింది.

ఆసియాపై భారత చైనా సరిహద్దు పరిష్కార ప్రభావం

కోహాట్, మార్చి 9

మొత్తం ఆసియా భవిష్యత్తు, దాని పురోభివృద్ధి భారత-చైనా వివాదంతో ముడిపడి ఉన్నదని ప్రధానమంత్రి నెహ్రూ నేడిక్కడ అన్నారు. "ఈ వివాద ఫలితం ఎలాఉంటుందో దానిపై ఆసియాచరిత్ర రూపొందించబడుతుంది.

"కాబట్టి, చైనాతో వ్యవహరించేటప్పుడు భారతదేశం ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించవలసి వుంటుంది మనదేశాన్ని గురించి మాత్రమేగాక, ఆసియాదేశాలన్నింటినికూడా దృష్టిలో వుంచుకోవాల"ని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి నేడిక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో ప్రసంగించారు.

"అంతర్జాతీయ సడవడికల సూత్రాలన్నింటినీ చైనా గాలికివదిలివేసి, కేవలం పాశవిక బలానికి ప్రాధాన్యత ఇస్తున్నది. చైనా యొక్క ఈ బలప్రయోగానికి మనం లొంగిపోయినట్లయితే, మనం కిందబడదబడతాము. మనపట్ల ప్రపంచంలో గౌరవం ఏమాత్రం వుండదు."

"పాకిస్తాన్‌తో మనకున్న వివాదాన్ని పరిష్కరించుకోనే నిమిత్తం భారతదేశం అన్నివిధాల కృషి చేస్తుంది. అయితే, సిద్ధాంతాలను వదిలివేసుకోవలసిన సమస్య లేదు" అని ప్రధాన మంత్రి అన్నారు.

"మనకు పాకిస్తాన్‌తో స్నేహం కావలసిందే. కాని స్నేహం అంటే మన సిద్ధాంతాలను వదలుకొనడం కాదు మనకు పూర్తిగా హానికరమయినవాటిని మనం అంగీకరించం"

"లడక్‌లోను, నేఫా ప్రాంతంలోను పోరాటం ఆగిపోయినప్పటికీ, చైనా ఇంకా టిబెట్‌లో పెద్దఎత్తున సైన్యాలను సమీకరించుకున్నది. మరొకవైపు ఏనాడైనా జరగవచ్చు

"సోవియట్ యూనియన్‌తో సహా ఇతరదేశాలపట్ల చైనాఅవలంబించుకున్న వైఖరితనంబట్టిచూస్తే వారి ఆలోచనలు ఎలావున్నాయో అర్థమవుతుంది 'తన పెద్దఅయియుర సాన్'ను కూడా వారు నిందించడం ప్రారంభించారు."

అణుశాస్త్ర విజ్ఞానంలో భారతదేశం ఎంత అభివృద్ధిచెందివున్నదంటే, తలచుకుంటే అణ్వస్త్రాన్ని తయారు చేసుకోగలదని ప్రధానమంత్రి అన్నారు "కాని కొంతకాలం క్రితం మనము అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నాము. మనం ఆ నిర్ణయానికే కట్టుబడి వుంటాము"

"చైనాకు అణ్వస్త్ర లేకుండావుంటే బాగా వుంటుంది ఒక వేళ వారిదగ్గర బాంబువుంటే వారు ఎప్పుడు దినియోగించుతారో ఎవరూ చెప్పలేరు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

అణ్వస్త్రయుగం మొత్తం ప్రపంచ వినాశనానికి దారితీస్తుందని గుర్తించబడే భారతదేశం శాంతియుత విధానాన్ని అవలంబించుతున్నదని ఆయన తెలియచేశారు.

"చైనా ఎంత తప్పుడు విధానాలను అవలంబించుతున్నదంటే కమ్యూనిస్టు దేశాలుకూడా దానిని ఖండించుతున్నాయి.

ఇప్పటికే కూడా చైనా విధానాలు సరియైనవని భావించే కొంతమంది కమ్యూనిస్టులు పంజాబులో వున్నారని ప్రధాని ఆరోపించారు. "వారు తప్పుమార్గం అవలంబించుతున్నార"ని ఆయన అన్నారు.

సంకుచిత నిధేశాలను విస్మరించి, మన దేశాన్ని బలపర్చవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు "మన దేశంలో వ్యవసాయిక, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తిని పెంచవలసిన్నది. బలపరచడానికి ఎక్కువ తోడ్పడుతుంది. మన రక్షణకు అది చాలా అవసరం." అని ఆయన అన్నారు.

పల్లెకోనలో పట్టపగలు నరకులాట

ఒకరికి తీవ్రమైన గాయాలు

రేపల్లె, మార్చి 8

రేపల్లె సమీపంలోని పల్లెకోనలో నిన్న వుదయం 8 గంటలకు శ్రీ నరాజగన్నాథరావును, మరికొద్దిరికి విరోధులు గొడ్డళ్ళతో నరికి ప్రమాదకరంగా గాయపరచారు. వారిలో శ్రీ జగన్నాథరావు పరిస్థితి ప్రమాదకరంగావుంది గాయపడినవారిని గుంటూరు హాస్పిటలుకు చేర్చారు.

హనుమంతరాయ గ్రంథాలయం ఏ విధంగా ఏర్పాటు చేసింది, ఇది ముందు ఏవిధంగా అభివృద్ధి చేయదలచుకుంటే వివరించి, అందరూ సహకారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు శ్రీ అప్పయ్య ప్రసంగిస్తూ, కళాకారులలో ఐకమత్యం ముఖ్యమని, అందుకు అందరూ కృషి చేయాలనీ, మనల్ని మనం తెలుసుకోలేకపోతుండు, ఇతరుల్ని సంస్కరించలేమనీ, అందుకు ప్రయత్నించాలనీ కోరారు

ప్రఖ్యాత మేకప్ ఆర్టిస్టు శ్రీ ఎ రామచంద్రరావు, ప్రఖ్యాత రచయిత శ్రీ గోపీచంద్, ప్రఖ్యాత చిత్ర పరిశోధకుడు శ్రీ మలంపల్లి సోమశేఖరశర్మ గార్లు మాణానికి తమ సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు రెండు నిమిషాలు మౌనంగా లేచి నిలబడి తమ శ్రద్ధాంజలి ఘటించారు.

సభ జయప్రదం కావాలని ప్రముఖులు పంపిన సందేశాలను శ్రీ శ్రీనివాస చక్రవర్తి చదివారు.

శ్రీ కేశవరావు వందనసమర్పణ చేశారు. (వి వి)

కళాకారుడు సత్యంగ్రహించి, సమాజోద్ధరణ చేయాలి

హనుమంతరాయ సాంస్కృతికోత్సవాల్లో పలువురి ఉద్బోధ

విజయవాడ, మార్చి 9

కళాకారుడు, సమాజ జీవిత లోతుల్ని చూచి, సత్యాన్ని గ్రహించి, సమాజ ఉద్ధరణకు ఉపయోగించిన ప్పుడే ప్రయోజనముంటుందని నేటి ఉదయము యిచ్చిన హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన రచయితల, కళాకారుల సమావేశంలో ప్రసంగించిన ప్రతివారూ ఉద్ఘాటించారు.

సమావేశానికి ప్రఖ్యాత నటుడు శ్రీ కోడూరు అప్పయ్య అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు సోమసుందర్, కొడాలి ఆదిశేషయ్య, అమరలింగేశ్వరరావు, రంటాల, ఎల్లోరా, స్వర్ణరాజు హనుమంతరావు, పి కేశవరావుగార్లు సమావేశంలో ప్రసంగించారు.

శ్రీ గురజాడ 'దేశభక్తి' గేయ గానంతో సభ ప్రారంభమయింది.

ఆహ్వానసంఘం తరఫున శ్రీ జి వి ఎస్ శాస్త్రి అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు శ్రీ అప్పయ్య మాట్లాడుతూ శ్రీ హనుమంతరాయ చిత్రపటానికి పుష్పమాలను సమర్పించారు.

ప్రఖ్యాత అభ్యుదయ రచయిత శ్రీ సోమసుందర్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, సాహిత్యం ప్రచారసాహిత్యంగా ఉండకూడదని ప్రచారం చేసిన మిత్రవాదులే నేడు తెగించి ప్రచార సాహిత్యం వ్రాస్తున్నారన్నారు ఇరవై సంవత్సరాలుపాటు చెక్కుచెదరకుండా నిలిచిన అభ్యుదయ సాహిత్య, కళాఉద్యమాలలో నేడు వైతన్యస్ఫూర్తి కనపడటంలేదనీ, ప్రజల్ని ఆలోచింపజేసి ఉత్తేజపర్చి, ముందుకు నడిపించవలసిన అభ్యుదయ రచయితలు చేయుమునుమకు కూర్చుంటున్నారనీ తెలియజేశారు

చాలామంది రచయితలు సినిమా రంగంలో ప్రవేశించి, కాసుకు లోనౌతున్న దురదృష్టకర పరిస్థితులు ఏర్పడ్డందుకు తమ విచారాన్ని తెలియజేసి, ప్రజాజీవితంతో సంబంధంఉంచుకోవాలనీ, చివరకు మిగిలేది కాసులు కాదని గుర్తించటం మంచిదని హెచ్చరించారు మానవత్వాన్ని మరుగుపరచే వృత్తిదాసులు కాకూడదన్నారు

వర్తమాన సాంస్కృతిక జీవితంలో నూత్న మల్లులు విరియించవలసిన్నదని కోరారు.

శ్రీ అమరలింగేశ్వరరావు ప్రసంగిస్తూ మంచి రచనలు రావటంలేదనీ, మంచి నటులు లేరనీ, ఉన్నవిమర్శన విమర్శించాలనీ ఆలోచించాలన్నారు. రచయితల, కళాకారుల మధ్య సమన్వయత రూపొందాలని కోరారు.

ప్రముఖ నటుడు శ్రీ కొడాలి ఆదిశేషయ్య ప్రసంగిస్తూ, నాట్యకళ నుడబ్బు ప్రోగుచేసుకోనందుకు వారు కొనేవారూ ఉన్నారనీ, కళ సేవకొరకు ఉపయోగించేవారూ వున్నారనీ, కళాకారుడు సమాజజీవితలోతుల్ని చూచి, సత్యాన్ని గ్రహించి సమాజ ఉద్ధరణకు కళను ఉపయోగించినప్పుడే ప్రయోజనం ఉంటుందనీ చెప్పారు మనిషిలో మంచిని పెంచుటకు ఉపయోగపడాలనీ, చౌకబారు పేరుప్రతిష్ఠలు సంపాదించటానికి ప్రాకులాడటం మంచిది కాదు చెప్పారు

నాట్యకళనువిమర్శించే సహృదయులు కావాలనీ, ఇది ఎంతో అవసరమనీ, విమర్శనలను సహృదయంతో తీసుకొనే నటులుకూడా ఉండాలనీ, నటులు తన సంస్కృతిని పెంచుకోవాలనీ కోరారు.

శ్రీ రంటాల గోపాలకృష్ణ ప్రసంగిస్తూ ప్రాచీన నాటక సాంప్రదాయాలకు, నవీన సాంప్రదాయాలకు మధ్య సమన్వయం ఏర్పడలేదన్నారు నటులు రసజ్ఞత్వంలో మునిగిపోవాలన్నారు. శబ్ద ఉచ్చారణలోకూడా నటులు జాగ్రత్త పడాలన్నారు

శ్రీ ఎల్లోరా ప్రసంగిస్తూ, నటులలో స్పోర్టస్‌మన్ స్పిరిట్ ఉండాలన్నారు. సంగీత, నాటక అకాడమీలు కొన్ని సమాజాలకు మాత్రం పనిచేసినంతమాత్రాన నాటకరంగం అభివృద్ధి చెందదనీ, కొన్ని సంవత్సరాలపాటు ఇన్ని ప్రదర్శనలు ప్రదర్శించిన వాటిని గుర్తిస్తామనే నియమం పెట్టుకొని, వాటికి సహాయం చేయాలన్నారు.

శ్రీ స్వర్ణరాజు హనుమంతరావు ప్రసంగిస్తూ, అవసరమైన కళను కొన్ని ఎరిగులు విధించి బంధించటానికి నేటికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు

సాంకేతిక విజ్ఞానం ఎవరిదగ్గర నుండైనా నేర్చుకోవచ్చునీ, కాని వసువుమాత్రం మనదే ఉండాలన్నారు.

ప్రఖ్యాత మేకప్ ఆర్టిస్టు శ్రీ కుమార్ తాను మేకప్ కళను ఎందుకు స్వీకరించవలసి వచ్చిందీ వివరించారు.

శ్రీ పి కేశవరావు ప్రసంగిస్తూ, నాటకాలు అశ్వాన్ని ఉద్దుడిదళం "అంతకు రిమ్మాంగ"ని శ్రీమతి జగ్గు అన్నారు అధ్యక్షులు డాక్టర్ అడినోవర్ అన్నారు.

మద్రాసులో 17 మంది కమ్యూనిస్టులవిడుదల

మద్రాసు, మార్చి 9

17 మంది కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీచేసింది

ఇంతకుముందు రెండుసార్లు మద్రాసు ప్రభుత్వం కొంతమంది కమ్యూనిస్టులను విడుదల చేసింది.

మద్రాసు రాష్ట్రంలో, 106 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యులను ప్రభుత్వం అరెస్టు చేసింది ఇంతవరకూ ఈ ప్రభుత్వం 77 మంది కమ్యూనిస్టులను విడుదల చేసింది ఇప్పటికి ఇంకా శాసనసభలో కమ్యూనిస్టు నాయకుడూ, రాష్ట్రరక్షణ సంఘంలో స్వభుడూ అయిన శ్రీ కళ్యాణసుందరంతో సహా 29 మంది డిటెన్షన్‌లోనే వున్నారు.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం

మార్చి 17, 18, 19 తేదీలలో

హైదరాబాద్, మార్చి 9

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం విజయవాడ జిల్లా కార్యాలయంలో మార్చి 17, 18, 19 తేదీలలో జరుగును. సమావేశము 17 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమవుతుంది కార్యవర్గ సమావేశము 16 సాయంత్రం 8 గంటలకు జరుగుతుంది.

ఎజండా: (1) జాతీయ సమితి, ప్రదేశ్ సమితి తీర్మానాలపై విచారణ (2) పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ, (3) పార్టీ నిధి (4) ప్రజాసమస్యలపై తక్షణ కార్యక్రమం.

సమితి సభ్యులంతా సకాలానికి హాజరు కావాలని కార్యదర్శి శ్రీ కె ఎన్. ఆర్. ఆంజనేయులు శ్రీ కోరుతున్నారు. (వి వి)

ఈనాం గ్రామాల వివరాలకు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 8

ఆంధ్రప్రదేశ్ ఈనాం రైతుసంఘ కార్యదర్శి శ్రీ కొసరాజు రాఘవదాసు గారిలా ప్రకటిస్తున్నారు.

1963 మార్చి 8 వ తేదీ ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఈనాం రైతుసంఘం తరఫున శ్రీ ఆవం సంజీవరెడ్డి (శాసన సభ్యులు)గారి నాయకత్వమున కార్యవర్గ సభ్యులూ రెవిన్యూమంత్రి శ్రీ నూతల రామచంద్రారెడ్డికి వినతిపత్రం సమర్పించాం. ఎస్టేటు లాండు చట్టము సెక్షను 3 (2) (డి) ని 1956 లో సవరించినా, సీలింగోర్డర్లు తీర్చులకల్ల ఈనాం రైతులు కోల్పోవుచున్న హక్కులు, రైతులు పడుచున్న ఆర్థిక బాధలను కూడా వివరించి, సెక్షను 3 (2) (డి) ని మరల సవరించవలసినదిగా మంత్రిని కోరాము.

మంత్రి సానుభూతితో విని ఎస్టేట్లు గాక మిగిలియున్న ఈనాంగ్రామములు, ఈనాం భాగములు లిస్టు జిల్లాలువారీగా అందజేయమని కోరారు ఆ లిస్టును పరిశీలించి ఈనాం రైతుల హక్కులను కాపాడుటకు మంత్రి అంగీకరించారు.

కాన సెక్షను 3 (2) (డి) నిరసనం క్రిందకూడాని ఈనాం గ్రామాలు ఈనాం రైతులు తమ వివరములను "శ్రీ ఆరికపూడి రామనాథం చౌదరి, ఆంధ్రప్రదేశ్ ఈనాం రైతు సంఘాధ్యక్షులు (అడ్వొకేట్), విజయవాడ-2"వీలాసమునకు మార్చి 15 వ తేదీలోపల చేయవలసిందిగా కోరుచున్నాను.

మార్చి 17 వ తేదీ ఆదివారం రాత్రి ఈనాం రైతు సంఘ సర్వసభ్యసమావేశం విజయవాడలో సంఘాధ్యక్షుని నివాసంలో జరుగును కాన సభ్యులు, అభిమానులు ఎల్లరు ఈ ప్రకటనను జాబుగా భావించి పై వివరములతో సమావేశములో పాల్గొనగోరుచున్నాను.

స్టాలిన్ తప్పులకు ఉద్యోగులు బాధ్యులుకారు

కృశ్చేవ్ ఉద్ఘాటన

మాస్కో, మార్చి 10

సోవియట్ యూనియన్‌లోని పున్నతాధికారులు, స్టాలిన్ హయాంలో జరిగిన అకృత్యములకు అరెస్టులను యెదిరిగి వున్నప్పటికీ ఆ అరెస్టులకు కారణాలు మాత్రం వారికి తెలియనివి సోవియట్ ప్రధాని యస్ యస్ కృశ్చేవ్ శనివారంనాడు ఒక సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన సోవియట్ మేధావులు, ప్రభుత్వోద్యోగుల ఒక సమావేశంలో మాట్లాడుతూ, స్టాలిన్ హయాంలో జరిగిన కొన్ని విషయాల్ని క్లుప్తంగా ప్రస్తావించారు

"ఆ కాలంలో, సోవియట్ అధికారులు, స్టాలిన్ పై అపరిమిత విశ్వాసాన్ని కల్గివుండేవారు అమాయకులకేకుండా బాధింపబడుతున్న విషయం వారికి గడు" అన్నారు

ఆయన ఇంకా యిలా అన్నారు:

"స్టాలిన్ కమ్యూనిజంకోసం తన సర్వస్వం ధారపోశాడు. ఆయన గొప్ప మార్క్సిస్టు కావడంలేదు అయితే, ఆయన సమిష్టి నాయకత్వ పద్ధతులను నిరాకరించి, లెనిన్ సూత్రాలకు వ్యతిరేకంగా వ్యవహరించి, తీవ్రమైన రాజకీయ సిద్ధాంత విషయిక తప్పిదాలను చేశారని చెప్పక తప్పదు"

"ఆయన తన చివరిదశలో ప్రజలు తన కప్పగించిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు."

సోవియట్ ప్రధాని ఉపన్యాస భాగాల్ని టాస్ వార్తాసంస్థ నిన్నరాత్రి ప్రకటించింది

శాసనసభ ప్రశ్నోత్తరాలు

కడప గెజెటెర్

హైదరాబాద్, మార్చి 9

కడపజిల్లా మొదటి గెజెటెర్ ఈ సంవత్సరాలే నెలలో సర్దంచేయబడుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు రెవిన్యూ మంత్రి సమాధానం ఇచ్చారు.

ఈ గెజెటెర్‌ను భారతప్రభుత్వం ఆమోదించవలసి వుంటుందని రెవిన్యూ మంత్రి అన్నారు.

గెజెటెర్ తీసుకొని రావడంలో కొంత జాప్యం జరిగినమాట నిజమేనని ఆయన అనుబంధ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

జాయింటుకలెక్టర్ల పదవి

జాయింటు కలెక్టర్ల పదవులను కొనసాగించవచ్చునా ప్రభుత్వ ఆలోచనల్లో వున్నదా అని శ్రీ విశ్వేశ్వరరావుగారు ప్రశ్నించగా రెవిన్యూమంత్రి ఇలా అన్నారు

"ప్రస్తుతం ఎనిమిది జిల్లాలలో జాయింట్ కలెక్టర్లను నియమించడం జరిగింది

జాయింట్ కలెక్టర్ల నిర్ణయించిన విషయాలకు సంబంధించిన కాయితాలపై కూడా జిల్లాకలెక్టరు సంతకం చేయాలా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమివ్వలేదు

కౌలు కేసుల విచారణాధికారం

కౌలుదారీ చట్టాలకు సంబంధించిన అన్ని కేసులను విచారించే అధికారం సివిల్ కోర్టులకు యివ్వాలనే సూచనల గురించి కౌలుదారీబిల్లులపై నియమించిన జాయింటు సెలెక్టుకమిటీ విచారించవున్నదని రెవెన్యూమంత్రి తెలియజేశారు.

కేసుల విచారణలో జరుగుతున్న జాప్యాన్ని గురించి మంత్రి అంగీకరించారు

రెండు నెలల్లోగా కేసులను నిర్ణయం చేయాలన్న ప్రతిపాదనను గురించి, అది సాధ్యంకాదని అంటూ త్వరగా తేల్చివేయాలని ఆజ్ఞలు చేస్తున్నామని అన్నారు.

ప్రశ్న "త్వరగా" అంటే మంత్రిగారి అర్థమేమిటి?

సమాధానం సాధ్యమయినంత త్వరగా

ప్రశ్న: మంత్రుల పర్యటనలు పెరిగిపోవడంతో తహశీల్దార్లకు రిక్రియేషన్ తిరగడమే సరిపోతున్నది

సమాధానమిచ్చిన ఆరోపణలు చేస్తే బాగుంటుంది.

మాధ్యమిక పాఠశాలలు

మాధ్యమిక పాఠశాలలను జిల్లా పరిషత్తులకుండి, పంచాయతీ సమితులకు మార్చడి చేసే విషయం ఆలోచనల్లో వున్నదని ప్రణాళికా శాఖామంత్రి తెలియజేశారు.

విద్యా విధానం వైఫల్యం

(1 వ పేజీ తరువాయి)

లేక ప్రజలు నానాబాధలు పడవస్తుంటే ఇలా కేటాయించిన మొత్తాలు మురిగిపోవటం దారుణమైన విషయం.

మూడవ ప్రణాళిక మూడవ పంచవర్ష రాంతానికి రు.7.2 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది ఇంకా రు 12 కోట్లు ఈ ప్రణాళికాకాలంలో ఖర్చుకావాలి. ఇది అయ్యేపనేనా అని సందేహం.

పాఠ్య గ్రంథాల ప్రచురణలో అవక తవకలు

పాఠ్యగ్రంథాలభరలుంచాలా హెచ్చుగా నిర్ణయించి ప్రభుత్వమే లాభాలు గుంజటం సహించరానివిషయం. పాఠ్యపుస్తకాలరేట్ల ప్రభుత్వానికి రు 18 లక్షలు లాభం వచ్చింది. ప్రయివేటు ప్రచురణకర్తలు పుస్తకం రు.0-6-0 అయ్యుతుంటే ప్రభుత్వంకు 0-10-0 అనిర్ణయించింది అలా చేసినా ఉపయోగించిన కాగితం ఎందుకూ పనికిరాని నాసికరం.

పాఠశాలలకు కావలసిన భవనాల నిర్మాణం ఆపుజేసి, సూటికి 50 మంది ఉపాధ్యాయులను పనినుండి తొలగిస్తూ నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం క్రింద 2 లక్షలమందికి విద్యగరపుతామనే మంత్రి వాదనను ఆయన అపహాస్యం చేశారు.

షీప్లు పద్ధతికి ఆయన తన తీవ్ర నిరసనను తెలియజేశారు. దీనివల్ల విద్యా ప్రమాణాలు పడిపోవటమేగాకుండా ఉపాధ్యాయుల పరిస్థితి అధ్వాన్నమవుతుందన్నారు.

అంతకుముందు డెమాక్రటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె వి. నారాయణరెడ్డి మాట్లాడుతూ బహుశార్థ సాధక విద్యా



సర్వేశ్వరరావు

విధానం అనులు జరపాలని కోరారు. ఇంకా మెకాలే విద్యావిధానం కొనసాగటం దురదృష్టకరమన్నారు.

శ్రీ భాగారెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ విద్యారంగంలో ద్వంద విధానం అమలుజరగటం కుంచిది కాదన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, ఉపాధ్యాయులు బదిలీలవంటి సమస్యలు ఆడిపార్టుమెంటుకు వదలి విద్యాధికారిని పెంచడానికి ప్రభుత్వం కృషి చేయాలని, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులుగా, తక్కువ చదువుకున్నవారిని, పరీక్షలలో ఉత్తీర్ణులుకాని వారిని ఉంచటం తగదన్నారు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా బాగా చదువుకున్న వారిని నియమించాలని కోరారు

ఆంధ్ర విశ్వవిద్యాలయం పట్ల ప్రత్యేక శ్రద్ధచూపించాలని, లాటరీవంటి పరీక్షా పద్ధతులను నిరాకరించి, లెనిన్లు సూత్రాలకు వ్యతిరేకంగా వ్యవహరించి, తీవ్రమైన రాజకీయ సిద్ధాంత విషయిక తప్పిదాలను చేశారని చెప్పక తప్పదు "

"ఆయన తన చివరిదశలో ప్రజలు తన కప్పగించిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు."

సోవియట్ ప్రధాని ఉపన్యాస భాగాల్ని టాస్ వార్తాసంస్థ నిన్నరాత్రి ప్రకటించింది

ఐనవోలు పంచాయతీ ఉపాధ్యక్షునిపై దౌర్జన్యం

కోర్టులో విఫలులైన పెత్తందార్ల ఉక్రోషం

మంగళగిరి, మార్చి 8

మొన్న మధ్యాహ్నం నాలుగ్గంటలకు గుంటూరుజిల్లా ఐనవోలు గ్రామంలోని చెరువువద్ద పంచాయతీ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ పాలకాయల నరసింహరావుగారిని గ్రామ పెత్తందార్లు పాలకాయల వెంకయ్య మొదలయినవారు పట్టుకొని కొట్టారు శ్రీ నరసింహరావుగారి కాలికి బలమైన దెబ్బతగిలింది. పోలీసు దర్యాప్తు సాగుతూంది.

ఐనవోలు పంచాయతీ బోర్డు వారి చెరువులోని చేపలు పట్టుకొనే హక్కును వేలానికి పెట్టింది. ఆ హక్కును పంచాయతీకి నిరాకరిస్తూ పాలకాయల సుందరరామయ్య, వెంకటరమణ బ్రాహ్మణ అనే పెత్తందార్లకోర్టు సాయానికి పరుగెత్తారు. వారు కోర్టును ఆ పుట కు తెచ్చిన 'స్టే' ఆర్డరును జిల్లా మున్సబు లోనికివేసి పంచాయతీ హక్కును ధృవపరిచారు జిల్లా ప్రిన్సిపల్ జడ్జికోర్టులో కూడా వారి ప్ర

రేడియో

మంగళవారం, మార్చి 12
శ 1884, ఫాల్గుణ 21

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తి రంజని: శ్రీ బదరీ నారాయణ సుప్రభాతమ్, 6-55 సూక్తి ముక్తావళి, 7-0 తె. వా., 7-15 చేటి విశేషం, 7-30 కదంబ కార్యక్రమం, 7-30 శ్రీగోవిందరాజన్, 8-00 ఆం. వా., 8-15 దేశభక్తి గీతాలు, 8-30 వయోలిన్, 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 భారతదేశం - చైనాభూతం (రూపకం), 12-30 కార్మికులకు, 1-00 స్త్రీల కార్యక్రమం, 1-30 గీతమంజరి; 1-40 హిందీ వా., 1-50 తె. వా., 2-0 వాతావరణ మూదన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా., 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7-00 తె. వా., 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్య సందిని, 7-45 రేడియో వార్తావాహిని, 8-0 పాంచజన్యం - రూపకం, 8-30 శ్రోతలు కోరిన పాటలు; 8-55 ప్రస్తుతాంశం, 9-0 ఆం.వా., 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 10-30 ఆం. వా., 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం. 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 సూక్త ముక్తావళి, 7-00 తె. వా., 7-15 ప్రస్తుతాంశం, 7-30 సంగీతశిక్షణ 7-30 సుగం సంగీత్, 7-45 సితార్, 8-00 ఆం.వా., 8-15 దేశభక్తిపాటలు; 8-30 వయోలిన్, 9-0 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11-40 ఉ॥ పాఠశాలలకు, 12-10 ఉ॥ పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికులకు; 1-00 పేరంటం; 1-30 వాద్యగోష్ఠి; 1-40 హిం. వా; 1-50 తె. వా; 4-00 వీణ, 2-10 ఆ. వా., 2-30 ప్రసారసమాప్తి.

సాయంత్రం 6-0 స్థానికప్రకటనలు, 6-05 ప్రాం వా, 6-20 సుగం సంగీత్, 6-30 నగరవాణి, 7-0 తె. వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-70 సాహిత్య సందిని; 7-45 రేడియో వార్తావాహిని, 8-0 శ్రోతలు కోరిన పాటలు; 8-30 వీణ, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం. వా, 9-15 ఉ వా, 9-30 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం; 10-30 ఆం. వా, 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

49.02 మీ (6120 కిలోసై)

ఉదయం: 6-30 హైం. ఎ. వరె, 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4940 కిలోసై.)

8-0 హైం. ఎ. వరె; 9-0 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం 11-40 హైం ఎ.వరె 12-10 వేణువు, 12-30 హైం ఎ వరె, 2-0 వీణ; 2-30 ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం: 6-0 హైం. ఎ. వరె; 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7-0 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సాహిత్యసందిని, 7-45 రేడియో వార్తావాహిని, 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 కాంగ్ ఎ వరె, 10-35 వాతావరణ మూదన, సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం, 6-45 మంగళగానం, 7-00 తె వా, 7-15 సంగీత మంజరి, 7-30 శ్రీయిది కురిప్పుగళ్, 8-00 ఆం వా, 8-15 ప్రసార సమాప్తి.

41 90 మీ (7160 లోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12-30 కదంబం, 1-00 వాద్య గోష్ఠి, 1-30 ఆం వా, 1-40 గీతమంజరి, 1-00 తె వా, 2-0 మధుర గీతం, 2-10 ప్రసార సమాప్తి.

సాయంత్రం. 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆంగ్లమున వార్తలు, 6-05 ప్రాంతీయ శ్రేయిదిగళ్, 6-20 వాతావరణ మూదన, సానిః ప్రకటనలు (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ (తమిళం), 6-35 టి ఇ విశ్వలక్ష్మి, 7-00 తె. వా, 7-15 గోటు వాద్యం, 7-30 ప్రసంగం - (తి రి), 7-45 పి ఎన్. కేదారవలం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం వా, 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 ఆంగ్లమున కార్యక్రమం, 10-00 సంగీతమాల- టి ఆర్ మహాలింగం' వేణువు, 10-35 సమాప్తి.

డాక్టర్‌గా నుండండి

ఇంటివద్ద పోస్టుద్వారా హోమియోపతిని గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజి డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు:

INDIAN HOMOEOPATHIC, COLLEGE
(Vav) JULLUNDUR CITY.

కావలెను

సినిమా వ్యాపారములో చేరుటకు వాటాదార్లు, వాటాదార్లను చేర్చుటకు కమిషన్ ఏజెంట్లు కావలెను. వివరములకు: విశాఖ మూవీస్ లిమిటెడ్, సూర్యాభాగ్, విశాఖపట్టణం-2.

టెండరు నోటీసు

ది 1963-64 సంవత్సరానికు కావలసిన మలేరియా 'బి' ఆయిలు, డయాజినాన్ మరియు మలాతియాన్ స్ప్రే చేయుటకు సీలు టెండర్లు ఈ దిగువ సంతకము గావింపబడిన మునిసిపల్ ఆఫీసులో ది 20-3-63 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును. టెండరు ఫారములు, షెడ్యూల్లు ఒక్కొక్క అయిటమునకు రు 2/- లు చొప్పున చెల్లించి రశీదు పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసువేళలలో మునిసిపల్ హెల్తు ఆఫీసునుండి పొందవచ్చును

మునిసిపల్ హెల్తు ఆఫీసరు
మరియు
కమీషనరు టెండర్లు.

ఈ వారం ధరల సమీక్ష

విజయవాడ, మార్చి 9

(విజయవాడ మార్కెటింగు ఆఫీసరు శేడందచేసిన, 7-3-63తో అంతమయ్యే వారములోని ధరల సమీక్ష) ఒక క్వింటాల్ ధరలు: ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు)

దిగుమతులు: తెనాలి మార్కెట్టుకు క్రిందటివారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 11,533 క్వింటాల్స్ బియ్యంలో ఈవారం 1504 క్వింటాల్స్ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 10,029 క్వింటాల్స్ బియ్యం మిగిలి యున్నవి.

విజయవాడ మార్కెట్టుకు క్రిందటి వారపునిల్వలు, ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 62,200 క్వింటాల్స్ బియ్యం, 18,800 క్వింటాల్స్ కందులు, 22,080 క్వింటాల్స్ మినుములు, 21,420 క్వింటాల్స్ పెసలు, 3,285 క్వింటాల్స్ శనగలలో ఈవారం 35,700 క్వింటాల్స్ బియ్యం, 2250 క్వింటాల్స్ కందులు, 3100 క్వింటాల్స్ మినుములు, 2500 క్వింటాల్స్ పెసలు, 800 క్వింటాల్స్ శనగలు ఖర్చు కాగా, వారాంతమునకు 26,500 క్వింటాల్స్ బియ్యం, 16,050 క్వింటాల్స్ కందులు, 18,930 క్వింటాల్స్ మినుములు, 18,920 క్వింటాల్స్ పెసలు, 2485 క్వింటాల్స్ శనగలు మిగిలియున్నవి.

ధరల సమీక్ష: ధాన్యం. మొదటి రకం బియ్యం విజయవాడలో సంబర్లు రు 2-17, ఏలూరులో కిచిడి రు 1-31 పెరిగినవి.

బియ్యం మొదటి రకం: సర్పావరములో సన్నాలు రు 1-00 తగ్గినవి రెండవ రకం: భీమవరంలో సన్నక్రిష్ణ కాటుకలు రు 1-34 పెరిగినవి. విజయవాడలో రు 2-00, తెనాలిలో రు1-00, నెల్లూరులో ఎర్రకేసర్లు రు 1-01 తగ్గినవి

జొన్నలు. రెండవ రకం ఆముదాలవలసలో రు 1-33 తగ్గినది. మూడవ రకం విజయనగరంలో రు 1-34 తగ్గినది.

పేరుశనగ కాయలు: విజయవాడలో రు 2-00, గుంటూరులో రు 1-00 పెరిగినవి. అనంతపురంలో రు 1-00, తెనాలిలో రు 4-40 తగ్గినవి. పప్పు: విజయవాడలో రు 1-00, అనంతపురంలో రు 1-66 తగ్గినవి. నూనె. విజయవాడలో రు 1-00, ఆదోనిలో రు 1-10, తెనాలిలో రు 1-30, విశాఖపట్నంలో రు 3-34 పెరిగినవి. గుంటూరులో రు 4-00, విజయనగరంలో రు 2-22 తగ్గినవి.

అపరాలు: కందులు: విజయవాడలో రు 2-00, రాజమండ్రిలో రు 1-00, పార్వతీపురంలో రు 4-42 పెరిగినవి.

మినుములు: రాజమండ్రిలో రు 1-00 పెరిగినది. విజయవాడలో రు 3-00, గుంటూరులో రు 3-00, విశాఖపట్నంలో రు 3-41, పార్వతీపురంలో రు 1-59 తగ్గినవి.

పెసలు. విజయనగరంలో రు 3-24 పెరిగినది గుంటూరులో రు 5-00, విశాఖపట్నంలో రు 1-13, పార్వతీపురంలో రు 1-11 తగ్గినవి శనగలు విజయవాడలో రు 2-17, గుంటూరులో రు 3-16 తగ్గినవి.

జీడిపప్పు: ఇండియన్ రకం: మీరాలో రు 1 30 తగ్గినది.

పసుపు: కొమ్ములు: కడపలో రు 9-00 తగ్గినది దుంపలు దుగ్గిరాలలో రు 22-00, కడపలో రు 14-00 తగ్గినవి.

పచిమిర్చి: లావు విజయవాడలో రు. 3-00, ఏలూరులో రు 4-00 తగ్గినవి. పన్నం: ఏలూరులో రు 3-00 తగ్గినది.

నిమ్మపండ్లు: విజయవాడలో రు 2-00 పెరిగినవి.

పత్తి: గుంటూరులో కాకినాడరకం రు 4-00 పెరిగినది. భారం ఆదోనిలో రు 8-00 పెరిగినది. లక్ష్మి ఆదోనిలో రు 7 00 పెరిగినది.

ఉల్లిపాయలు: బళ్ళారి హిందూపురంలో రు 5-00, కడపలో 2-98 తగ్గినవి. నాటు: తాడేపల్లిగూడెంలో రు 2-00, హిందూపురంలో రు 1-00 పెరిగినవి.

జొన్నలు: తెల్లవి అనంతపురంలో రు 1-00 తగ్గినది

పెయ్యి గుంటూరులో పల్నాడు రకం దేశవాళి రకం రు 5-00 తగ్గినది.

మిర్చి: జి 2 1 వ రకం గుంటూరులో రు 20-00 పెరిగినది. జి 2 రెండవ రకం గుంటూరులో రు 20-00 పెరిగినది.

భారీపన్నులను ప్రజలు భరించక తప్పదట
శ్రీ మొరార్జీ ప్రసంగం

బొంబాయి, మార్చి 9

పన్ను చెల్లించువాడే పన్నులువేసే మార్గాలను ఆర్థికమంత్రికి అందచేస్తున్నాడని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడిక్కడ బహిరంగసభలో చెప్పారు.

బడ్జెట్ ప్రతిపాదన లయిపోయిన తర్వాత, ప్రభుత్వం ఏవిధంగా పన్నుల ద్వారా ఆదాయాలను అధికం చేసుకోవచ్చునో నూచిస్తూ తనకు అనేక ఉత్తరాలు వచ్చాయని ఆయన చెప్పారు. కాని ప్రతివాడు పన్నులభారం తప్పపడకుండాఉంటే విధంగానూ, ఇతరులపై ఏవిధంగా వేయవచ్చునో నూచిస్తున్నారన్నారు.

దీనివలన, తాను అందరిపై నా పన్నులు పడేట్లు చూడగలిగానని, కాకపోతే భారం సమంగా పడేటట్లు తన విచక్షణను మాత్రమే ఉపయోగించవలసి వుందరీ ఆయన చెప్పారు.

మహిళలకు బంగారపు నగలను తగ్గించి, పురుషుడామెను బానిసగా చేసుకొన్నాడని శ్రీ మొరార్జీ బంగారం విధానంపై మాట్లాడుతూ అన్నారు.

నగలు అందాన్ని అధికంచేస్తాయని భావించవలదని ఆయన మహిళలకు విజ్ఞప్తిచేశారు.

దురాక్రమణదారుని వెళ్ళగొట్టే వరకూ, ప్రజలు భారీ పన్నులను సంవత్సరం సంవత్సరం భరించవలసివుంటుందని ఆయన హెచ్చరించారు.

తాను పన్నులువేసినప్పుడు, ప్రపంచంలో ఎవరూ పన్నులువేశారని తాను అనుకోనన్నారు.



మార్చి 9న బరంపురంలో జరిగిన బంగారు పనివారి పూరేగింపు

పూర్తిగా తయారు కాకుండా మిగిలిపోయిన నగలు
సొంతదారులకు తిరిగి ఇచ్చివేయాలని
బంగారు కంట్రోలు బోర్డు ఉత్తర్వు

బొంబాయి, మార్చి 10

బంగారం కంట్రోలు ఉత్తర్వులు అమలుజరపబడినవాటికి (గత జనవరి 8-సం॥) స్వర్ణకారులు, బంగారు నగల వ్యాపారులవద్ద 14 క్యారెట్ల వన్నెకు మించి, తయారీలోవుండి అసంపూర్తిగా మిగిలిపోయివున్న బంగారు నగలను, పూర్తిచేయడానికి వీల్లేదని, వాటిని నగలు చేయించుకొనేవారికి వాపసు చేయాలని నిన్న ఇక్కడ బంగారం కంట్రోలుబోర్డు అధికారపూర్వకంగా ప్రకటించింది.

ఈబోర్డు నిన్న ఇక్కడ సమావేశమై, ఈ విషయానికి సంబంధించిన వివరణలను తయారు చేసింది.

14 క్యారెట్ల వన్నెకుమించిన నగల నిమిత్తం ఈ బంగారం ఉపయోగించబడుతున్నదని నగలు చేయించుకొనేవ్యక్తి, నగలవ్యాపారి కలసి బంగారం కంట్రోలు ఉత్తరవులకు లోబడి విస్పష్టమైన ప్రకటనలు చేసుకొని ఉన్నప్పుడే, అలాంటిఅసంపూర్తినగలనువగలవ్యాపారి నగలు చేయించుకొనే వ్యక్తికి వాపసు చేయవచ్చని, ఈ ప్రకటన తెలియజేసింది. బంగారం కంట్రోలు ఉత్తరవులు అమలుజరపబడినవాటికి, నగల తయారీ నిమిత్తం నగలవ్యాపారికి వ్యబడిన బంగారం విషయంలోనే వర్తిస్తుందని ఈ ప్రకటన వివరించింది.

అలాజరగని సందర్భాలలో, అసంపూర్తిగా నిలవవున్న నగలను, నగల వ్యాపారిగాని, లేదా స్వర్ణకారులుగాని తిరిగి పరగించి, 14 క్యారెట్ల వన్నెతోగాని లేదా అంతకు తక్కువ వన్నెతోగానినగలుచేసి, వాటినికొనుగోలుదారులకు ఇవ్వాలనీ, లేదా అసంపూర్తి నగలను ఎవరైనా రైతెన్నుకలిగిన నగల వ్యాపారికి అమ్మివేసి, వచ్చిన డబ్బును కొనుగోలుదారులకివ్వాలని ఈ ప్రకటన వివరించింది.

బంగారంకంట్రోలుబోర్డు అధ్యక్షుడు శ్రీ జి బి. కోటక్, తదితర బోర్డు సభ్యులు నిన్న ఇక్కడ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయిని కలుసుకొని, బంగారం కంట్రోలు ఉత్తరవు అమలుకుసంబంధించిన వివిధసమస్యలను చర్చించారు.

ఎక్కువ వన్నెగల బంగారు నగలను విదేశాలకు కరుతుతచేసే విషయంలో సహకార మిస్తూ, తమవిధానాన్ని అమలు జరపడానికి గాను పరిపాలక యంత్రాంగాన్ని యేర్పాటు చేసే విషయాన్ని కూడా బోర్డు చర్చించింది.

బోర్డు సభ్యులు ఈ నెల చివరి వారంలో మద్రాసు, కోయంబత్తూరు, బెంగుళూరు, హైద్రాబాద్ మొదలైన దక్షిణాది పట్టణాలు సందర్శించి, ఈ ఉత్తర్వులవల్ల సమస్యలు ఏర్పడిన వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తారు.

14 క్యారెట్లవన్నెగల నగలుతయారీకి సంబంధించిన సమస్యలపై తోడ్పడేందుకు పదిమంది సభ్యులతో కూడిన సాంకేతిక సలహా సంఘం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ సంఘానికి బోర్డు కార్యదర్శి డా యన్ ఏ కర్మకర్ సర్‌గా ఉంటారు.

ఈ సంఘం ఈ నెల 19 న న్యూఢిల్లీలో మొదటి సమావేశం జరపవచ్చని తెలుస్తోంది.

అత్యవసరకమిటీలనిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సూచనలు పాటించనక్కరలేదట!
ప్రణాళిక పద్దుపై జరిగిన చర్చకు మంత్రి శ్రీ చెన్నారెడ్డి సమాధానం

హైద్రాబాద్ మార్చి 9

రాజకీయ వివక్షతో కమ్యూనిస్టులను అత్యవసర కమిటీలనుండి తొలగించలేదని, కేంద్ర ప్రభుత్వ సూచనలను, యథాతథంగా తాము ఆమోదించనక్కరలేదని, తమకు నమ్మకమున్నవారే కమిటీలలో ఉండటం అవసరమని భావించటం సహజమని ప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు కూడా అన్నారు.

గత పదిసంవత్సరాలనుండి పొందిన అనుభవం దృష్ట్యా పంచాయితీ పరిపాలనలో మార్పులు ప్రవేశపెడుతున్నామని, సమాజవికాసం, ప్రణాళిక పద్దుపై శాసనసభలో జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు ఆయన అన్నారు. మొదటి దశలో ఇటువంటి మార్పులు తప్పనిసరి అని, జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత వివిధ రాజకీయ పార్టీల, వ్యక్తుల అభిప్రాయాలను, దృష్టిలో ఉంచుకొనే ఈ మార్పులు చేస్తున్నామని, అటువంటి మార్పులు తుగ్లక్ మార్పులని అనటం సరికాదని అన్నారు ప్రతి జిల్లాలోని పంచాయితీ వ్యవహారాలను, ఒక పంచాయితీ కమీషనర్ చూడటం అసాధ్యమవుతున్నందున డిప్యూటీ కమీషనర్లను కూడా నియమించటం అవసరమని భావిస్తున్నామని తెలియజేశారు.

ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ యిలా అన్నారు:

పంచాయితీ సమితులలో సిబ్బంది ఎక్కువ అయినమాట వాస్తవమే అందువల్ల 41 మంది అధికారులను తొలగిస్తున్నాం. దీనిని దృష్టిలో పెటుకునే సిబ్బందిని తగ్గించటానికి ప్రయత్నిస్తున్నాం. ఆ ప్రయత్నంలో భాగమే మేము సేజర్ల పదవిని రద్దుచేయటం రెండేసి బ్లాక్‌లకు కలిపి ఒక సాంకేతిక ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుని నియమించే విషయం కూడా ఆలోచనలో ఉంది.

గ్రామసేవకులకు ప్రోత్సాహం లేదనటం సరికాదు. అందులో పెన్షన్ గ్రేడులు ఉన్నాయి కొన్ని పరీక్షలలో ఉత్తీర్ణులయితే ఎక్స్‌టెన్షన్ సఫీసర్లుగా నియమితులవుతారు. ఇప్పటికి 16 మంది అలా శిక్షణకు పంపటం జరిగింది. పంచాయితీ సమితులలో, జిల్లా పరిషత్‌లలో పనిచేసే సిబ్బంది, ప్రభుత్వ సిబ్బందిగా పరిగణింపబడతారా? లేక పంచాయితీ సమితి, జిల్లా పరిషత్ సిబ్బందిగా పరిగణింపబడతారా? అనే విషయంలో భేదాభిప్రాయాలు ఉన్నాయి ప్రభుత్వము నియమించిన కమిటీయే ఈ సిబ్బందిని ఎన్నిక చేస్తుంది కాని, మీరు పంచాయితీ సమితి క్రింద పనిచేస్తారు. వారి ఉద్యోగ నిబంధనలకు సంబంధించినంత మట్టుకు ప్రభుత్వసిబ్బందిగానే గుర్తించబడతారు

ఆత్మకూరు పంచాయితీ సమితిలో, కార్యాలయ భవనాలు నిర్మాణానికి లేపీలు విధించకుండా ప్రభుత్వం అడ్డుపడటానికి రాజకీయ కారణాలు కావు

చిత్తూరు జిల్లాలో గంగాధర నెల్లూరు సమితి అవిశ్వాస తీర్మానం ప్రాసయినమాట నిజమేనని, 2/3వంతు మెజారిటీలు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా వచ్చినవని, ఆర్. డి. ఓ. తెలియజేశారు. కాని ఓటింగులో పాల్గొన్నవారిలో కొంతమందికి ఓటింగ్ హక్కులేదని న్యాయశాఖ భావించింది, అదేవిషయాన్ని హైకోర్టు కూడా ధృవపరిచింది అనదువల్ల ఆ తీర్మానానికి దానికి విలువలేకుండా పోయింది.

జిల్లా పరిషత్‌లకు, ప్రభుత్వం యిచ్చే నిధులు నాల్గు వాయిదాలలో అందజేస్తున్నాం. 1963 ఏప్రిల్‌లో మొదటిది ఏప్రిల్ నెలలో యిచ్చాం. నిధులు యిచ్చిన తర్వాత సంవత్సరం వరకు, ఖర్చుపెట్టుకోవడానికి వీలుగా ఒక జి ఓ వుంది అందువల్ల నిధులు మురిగిపోయే పరిస్థితులేదు.

రాజకీయ వివక్షతతో కమ్యూనిస్టులను గ్రామ అత్యవసర కమిటీల నుండి తొలగించటంలేదు కేంద్రప్రభుత్వ సూచనలను యథాతథంగా ఆమోదించనక్కరలేదు. మన అవసరాలకు వీలుగా మార్పులు కూడా చేసుకున్నది.

ప్రణాళికా పథకాల కేటాయింపులు ఖర్చు గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు.

ఇదివరకటి ప్రణాళిక ప్రకారమే గత మూడు సంవత్సరాలలో కేటాయించిన మొత్తంలో నూటికి 48 పాళ్లపైగా డబ్బు ఖర్చుపెట్టడం జరిగింది ఖర్చు పెట్టనందుల్లో 40 శాతము మాత్రమే అందుకు భయపడనక్కరలేదు ఖర్చుపెట్టడానికి కావలసిన అవసరమున యంత్రాంగం వుంది ఖర్చుపెట్టడానికి కావలసింది ఇంకా డబ్బే! గత రెండు ప్రణాళికల అనుభవం దృష్ట్యా ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలలోనే పని బాగా సాగుతుందని తేలింది

సాంఘిక సంక్షేమ పథకాలకు కేటాయించిన మొత్తాన్ని, జనాభా దృష్ట్యా సమకూర్చు, పంచాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సి. విఠల్ రెడ్డి గారు, చేసిన సూచన చాలా మంచిదనే, భావిస్తున్నాను.

పట్టేపేరు పంచాయితీ సాధారణ ఎన్నికలు పూర్తి అయ్యేవరకు పంచాయితీ వ్యవస్థలో ఎన్నికమార్పు జరగదు

విస్సన్నపేట సమితిలోనివిధ్వాధికారి వచ్చిన ఆరోపణలు రుజువుకాకపోయినా గత డిశంబరులోని ఆయనను అక్కడి నుండి బదిలీచేశారు.

వి విశ్వేశ్వరరావు నేరా విషయాన్ని ప్రస్తావించకపోయినా మంత్రిగారి దృష్టికి ఒక విషయం తేవాలనుకొంటున్నాను ఆ అధికారి అక్కడ నుండి బదిలీ చేయబడ్డా ఆయన వెంటనే సెలవు పెట్టాడు సెలవుకాలం పూర్తవటంతోటే మళ్ళీ తిరిగి అక్కడే పని చేస్తున్నాడు

మంత్రి సెలవు పెట్టి అక్కడేఉంటే ప్రభుత్వం చేయులిగేది ఏమీలేదు కాని సెలవు అనంతరం అక్కడే నిలేయాంటే అది గట్టిగా ఆలోచించదగ్గ విషయమే ఆ విషయాన్ని పరిశీలిస్తాను

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించే మొత్తాన్ని 40, వేలనుండి 29 వేలకు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

పి వి. రమణ, పి శ్యామసుందరరావు తెచ్చిన కోత తీర్మానం మూజువాణీ ఓటుతో వీగిపోయింది

తర్వాతి సభ ప్రణాళికా పద్దును ఆమోదించింది.

వెనుకబడ్డజిల్లాలకు కేటాయించిన కాస్తడబ్బు కూడ ఖర్చుకానిస్థితి
శాసనమండలిలో ప్రసంగిస్తూ శ్రీ దారపు గోవిందరాజుల విమర్శ

హైదరాబాదు మార్చి 7

శాసనసభలోను, శాసనమండలిలోను గల ప్రజాప్రతినిధుల ఒత్తిడివల్ల వెనుకబడిన జిల్లాలకూ అభివృద్ధికి ప్రభుత్వం కాస్తో కుస్తో డబ్బు కేటాయించినా, అదికూడ పూర్తిగా వినియోగించడం లేదని ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో శ్రీ దారపు గోవిందరాజులు ఇటీవల బడ్జెట్‌పై ప్రసంగిస్తూ విమర్శించారు.

శ్రీ గోవిందరాజులు ఇలా అన్నారు:

"ఈ బడ్జెట్ చూచినపుడు సామాన్య ప్రజలపై భారము మోపి పైవర్గాలవారికి కట్టబెట్టే లక్షణాలు గోచరిస్తున్నాయి.

ఆంధ్రదేశ ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా వున్నాయని అని మంత్రిగారు సెలవిచ్చారు. అయినా ఉద్యోగిచ్చేవారి సంఖ్య పెరిగినా నిరుద్యోగము పెరిగిపోతూందనిమంత్రిగారే అంగీకరించారు

"ఆహార ధాన్యాలు వుత్పత్తి పెరిగి రైతుల పరిస్థితి బాగుపడిందని మంత్రిగారన్నారు. మూడవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను సాధిస్తున్నామని చెప్పడానికి ముందు సంవత్సరం వుత్పత్తి సాధారణంగా మామూలు రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తిచేసి మూడవ పంచవర్ష ప్రణాళిక మధ్యలో వ్యవసాయ పద్దుక్రింద, నీటి వనరుల పద్దుక్రింద కోట్ల కొలది రూపాయల ఖర్చు అయిన తరువాతనైనా పేకేజీ ప్రోగ్రాములు, చీడపురుగు నివారణ స్కీములు అమలుజరిపినతరువాత నైనా వుత్పత్తి పెరిగిందా? పెరిగినా, ఎంత పెరిగిందని చూడాలి. 61-63 సంవత్సరములో వుత్పత్తి 60-'62 సంవత్సరముకంటె ఎక్కువవే కాని 58-59 59-60 సంవత్సరాలతో పోల్చితే ఆహార ధాన్యాలుగాని మొత్తం ఆహార పదార్థాలు ఆహారేతర ధాన్యాలుగాని లేదా ప్రధాన ఆహార ధాన్యాలైనవరి, జొన్న, రాగి మొత్తంగా పంటగాని, వాటికింద విస్తీర్ణం కాని, ఎకరానికి పండే పంటగాని మెరుగుపడలేదు సరికదా తగ్గింది అని లెక్కలు రుజువు చేస్తున్నాయి.

"ఈ సంవత్సరం చూస్తే ఖమ్మం, కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో పంటలు పోయినట్లు స్పష్టమైన రిపోర్టులు వస్తున్నాయి.

"వ్యవసాయదారులుఎంత చొరవపెట్టుకొన్నా వినకుండా గత సంవత్సరం భూమిశిస్తును పెంచారు. సహకార పరపతి సంఘాలు, భూమి తనఖా బ్యాంకులకు కొన్ని హద్దులు పెట్టారు అప్పులిచ్చుటకు బంగారము తనఖా పెట్టుకుందామంటే డీలర్ వ్యాపారులు అప్పులిచ్చుటలేదు.

వెనుకపడిన జిల్లాలను అభివృద్ధి జేయుటలో ప్రభుత్వదృష్టి సరిగాలేదు. ఇక్కడ శాసనసభ్యులు ఒత్తిడిపై వాటి అభివృద్ధికి కొంతపైకము కేటాయించినా ఆ పైకము తిరిగి ప్రభుత్వ ఖజానాకు వస్తున్నది. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లాలో మైనరు యిరిగేషనుకు 8 లక్షలు కేటాయిస్తే 8 లక్షలు మాత్రం ఖర్చు అయింది. ఆ పట్టనున్న ప్రభుత్వ యంత్రాంగము ఏమి చేస్తున్నట్లు?

వంశధార ప్రాజెక్టు

పంద సంవత్సరాలనుండి వంశధార ప్రాజెక్టు కొరకు జిల్లా రైతాంగం ఎదురు చూస్తున్నది 8 లక్షల యకరాలకు నీరు లభిస్తుంది కొన్ని రోజులు 'మదనాపురమని, కొన్ని రోజులు 'పింగిడి' అని మరికొన్ని రోజులు 'గొట్ట' అన్నారు. యీ బడ్జెటులో నామమాత్రమైన డబ్బు కేటాయించి వంశధార ప్రాజెక్టు లేకుండా చేస్తారన్నమాట. ప్రాజెక్టు రాకుండా జిల్లావారే ఢిల్లీ వెళ్తున్నారన్నారు. వారెవరో బయట పెట్టండి పలుకుబడికి లోబడకుండా స్థల నిర్ణయము చేయండి పని ప్రారంభించండి ప్రజలు సహకరిస్తారు అడ్డుపడే వారెవరో బయట పెట్టండి. ఆంధ్రదేశ సౌభాగ్యానికి వెనుకబడి ప్రాంతాల అభివృద్ధికి అడ్డము పడ్డవారిగా వారిని ప్రకటించండి.

ప్రభుత్వానికి రోజురోజుకీ, అప్పులు పెరిగిపోతున్నాయి. మనకు ఆదాయము తెచ్చి పెట్టే ఏ ఒక్క పద్దు కూడా ఈ పద్దుకి చాలటం లేదు కేంద్ర ప్రభుత్వంవద్దకేలేకుండా కోటీశ్వరులకు కోట్ల కొలది డబ్బు మంజూరు చేస్తున్నారు. కాని మన రాష్ట్రానికిచ్చే అప్పుకు వడ్డీరేటు చూస్తే భారీ వ్యయ భారము కాబూలివాలా పద్ధతి గావున్నది. మనకు కేంద్రంనుండి సర్దైన వాటాలను రాబట్టాలి. వడ్డీరేటు తగ్గించేటట్లు చూడాలి.

ప్రభుత్వభూమి విధానాలను, ఆహార వుత్పత్తికి అడ్డంకువున్న యితర విధానాలు మారుకోకపోతే మన రాష్ట్ర పరిస్థితులు అధ్వాన్నంగాతయారవుతాయి"

నందిపాడు హైలెవెల్ కాలువ నిర్మించాలి
మంగళగిరి బ్లాక్ కమ్యూనిస్టు సమితి డిమాండు

మంగళగిరి, మార్చి 10

పదేళ్ళనుండి ఆశ గొలుపుతూ ఎప్పటికప్పుడే వెనక వెడుతున్న పెదనందిపాడు హైలెవెల్ ఛానల్‌ను వెంటనే నిర్మించాలని 8వ తేదీన సమావేశమయిన మంగళగిరి బ్లాకు కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

ఈ కాలువ నిర్మాణం వలన లక్ష ఎకరాలు సాగు అవుతుంది. 30 గ్రామాలకు తుంగభద్ర నీరు తీసుకుంటారు.

సమావేశంచేసిన ఇతరతీర్మానాలలో నెల్లూరు వ్యవ. కూలి బాయికుడు శ్రీ కాలేషా వృతికి సంతాపం తెలుపుతూ ఒకటి, కమ్యూనిస్టు డిపెన్యూల విడుదల కోసమూ వేరొకటి వున్నాయి.

సాంకేతికాభివృద్ధికి యువకర్షకుల క్లబ్
అవసరమని బొకన్ ప్రసంగం

విజయవాడ, మార్చి 9

అమెరికావారి అంతర్జాతీయ అభివృద్ధి శాఖ తరపున వ్యవసాయాభివృద్ధి శాఖలో ఉద్యోగి ఎల్ వి. బొకన్ వ్యవసాయాభివృద్ధి అవసరాన్ని గురించి నిన్న సాయంత్రం యిన్పట అంతర్జాతీయ సాంస్కృతిక సంఘం సమావేశంలో ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ జి యస్ నాయకు సమావేశానికి అధ్యక్షత వహించారు.

సంఘ అధ్యక్షుడు శ్రీ షెరీఫ్, బి. హుస్సేన్ అహమ్మద్ స్వాగతం చెప్పారు. (వి. వి.)

మీ చొక్కాల